

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## రైతు కోసం 'చంద్రన్న' పోరుబాట

# నీ కోసమే చూత్తండామయ్యా!





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

దేశంలో అంతిమంగా గెలిచేది, నిలిచేది అత్యున్నతమైన అంబేద్కర్ రాజ్యాంగమే. జగన్‌లాంటి నాయకుడు వస్తారని నాడే ఊహించి, భారత రాజ్యాంగంలో పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించారు. వైసిపి ప్రభుత్వం తెచ్చిన జీవో నంబర్ 1 ను హైకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నాం.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## రైతు పాదయాత్ర .. వైసీపీ ప్రభుత్వానికి అంతిమ యాత్ర

చంద్రబాబు వెల్లడి



వారం రోజులు గడువుతో తాజా అల్టిమేటం

వైసీపీ ఇవ్వకుంటే టిడిపి వచ్చాక రైతులకు పరిహారం చెల్లింపు

ఈ సిఎంకు పాలించే అర్హత వుందా?

నాతో కలసి పోరాటానికి రైతులు సిద్ధంగా వుండాలి

5 కోట్ల మంది ప్రజలకు, సైకో మధ్యనే యుద్ధం

ఆకు రౌడీలకు భయపడతానా?

తణుకు రైతు పోరుబాట సభలో చంద్రబాబు ధ్వజం

రైతులు తలపెట్టిన పాదయాత్ర వైసీపీ ప్రభుత్వానికి అంతిమయాత్ర అవుతుంది అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. అకాలవర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం నుంచి తణుకు పట్టణం వరకు చంద్రబాబు రైతులతో కలసి పాదయాత్ర నిర్వహించారు. 14 కిలోమీటర్ల పొడవునా సాగిన పాదయాత్రలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. అనంతరం తణుకు పట్టణంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రైతులకు న్యాయం చేయకపోతే ఈ ముఖ్యమంత్రిని నిలదీద్దాం. అవసరం అయితే తాడేపల్లి వెళదాం అని పిలుపునిచ్చారు. రైతుల తరుపున నేను చేసిన నాలుగు డిమాండ్లను ప్రభుత్వం తీర్చాలి. వారం రోజుల్లో ప్రభుత్వం మాడిమాండ్లు తీర్చాలి. లేదంటే అప్పుడు తదుపరి పోరాటం చేస్తాం అని వెల్లడించారు. దెబ్బతిన్న మొక్కజొన్న, జొన్న, వరికి ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలి. హార్టికల్చర్ పంటలకు ఎకరానికి రూ.50 వేలు ఇవ్వాలి. ఇన్సూరెన్స్ కట్టలేదు కాబట్టి, నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలి. ఈ ప్రభుత్వం ఇచ్చే వరకు మనం పోరాడుదాం. ప్రభుత్వం అప్పటికీ ఇవ్వకపోతే. మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ జిల్లాలో పెద్దఎత్తున ఆక్వా కల్చర్ ఉంది. రాయలసీమలో హార్టికల్చర్. ఈ ప్రాంతంలో ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించాను. నాడు ఆక్వా కు యూనిట్ విద్యుత్ రెండు రూపాయలకు ఇచ్చే వాళ్లం. కానీ ఇతను వచ్చి రూ. 1.50 కు యూనిట్ విద్యుత్ ఇస్తాను అని చెప్పారు. ఇవ్వలేదు. రకరకాల నిబంధనలు పెట్టాడు. మనం వచ్చిన తరువాత ఆక్వా జోన్, నాన్ ఆక్వాజోన్ అనే నిబంధనలు లేకుండా అందరికీ యూనిట్ విద్యుత్ రూ.1.50 ఇద్దామని చంద్రబాబు చెప్పారు. ఇప్పుడు చుక్కల భూములు అంటున్నాడు. సర్వే అంటున్నాడు. ఈ విషయంలో కూడా అక్రమాలు జరుగుతున్నాయి. ప్రజలు

V లో

## అధికార 'అహం' కు హైకోర్టు 'చెక్'



జీవో నంబరు 1 కొట్టివేసిన ఉన్నత న్యాయస్థానం

చీకటి చట్టంతో చంద్రబాబు, లోకేష్ పర్యటనల్లో అర్థం లేని ఆంక్షలు

జీవో కొట్టివేతతో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ

చీకటి చట్టంపై కోర్టును ఆశ్రయించిన కొల్లు రవీంద్ర, సీపీఐ రామకృష్ణ, కన్నా లక్ష్మీనారాయణ

వ్యాఖ్యలు విచారించి తుదితీర్పు వెలువరించిన ఉన్నత న్యాయస్థానం

ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా వున్న జీవో నంబరు 1ని హై కోర్టు కొట్టివేయటం రాష్ట్ర

IV లో

## వైసీపీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిపై విచారణ

## వర్ల రామయ్య ఫిర్యాదుపై నేషనల్ ట్రైబల్ కమిషన్ ఆదేశాలు



VI లో

## జీవో నంబర్ 1 రద్దు జగన్ మూర్ఖత్వానికి చెంపపెట్టు: యనమల



VI లో




## అంబేద్కర్ రాజ్యాంగమే గెలిచింది

నారా లోకేష్ వెల్లడి



జీఓ.01 రద్దు జగన్ కు చెంపపట్టు..

చెల్లదని జీఓ ఇచ్చినరోజే చెప్పా

ఎపి చరిత్రలో తొలిసారిగా జగన్ పాలనలో దళితుల భూమి తగ్గింది

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, అంబేద్కర్ విదేశీవిద్య పునఃప్రారంభిస్తాం

జగన్ రద్దు చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తాం

ఎస్సీలతో లోకేష్ ముఖాముఖి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ముందు రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఓడింది. జీఓ-01 రద్దు జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు లాంటిది అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. జీఓ ఇచ్చిన రోజే ఇది చెల్లదు అని జగన్ కు నేను చెప్పాను. నేడు అదే జరిగిందని అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడులో ఎస్సీ లతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. సమావేశంలో యువనేత మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి దళితులకు సంబంధించిన 27 పథకాలు రద్దు చేశాడు. అంబేద్కర్ పేరును విదేశీవిద్య పథకానికి చంద్రబాబు పెడితే, జగన్ దానిని తీసేసి తన పేరు పెట్టుకున్నాడు. మేం అధికారంలోకి వచ్చాక దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించి, ఖర్చు చేస్తామని చెప్పారు. ఏపీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన దొంగ లెక్కలు బాగా రాస్తాడు. నిధులు కేటాయిస్తాడే తప్ప, ఖర్చు చేయడు. టీడీపీ

IV లో

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



జీవో నెం.1 ని హైకోర్టు కొట్టివేయడం జగన్‌కి చెంపపెట్టు. ప్రజా హక్కులను భంగం కలిగించే ఇటువంటి నల్ల చట్టాలు న్యాయస్థానాల ముందు నిలబడవు. ఇది ప్రజా విజయం.

– కింజరపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి

## రాష్ట్రంలోని సర్పంచ్‌లు విద్యుత్ బిల్లులు కట్టవద్దు: వైవిబి



ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు ఉమ్మడి విజయనగరం జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి విజయనగరం జిల్లా సర్పంచ్ ల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని సర్పంచుల సమస్యలపై ప్రసంగించిన వై.వీ.బి. రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 12918 గ్రామపంచాయతీల సర్పంచులు ఎవ్వరు పంచాయతీల కరెంట్ బిల్లులు కట్టవద్దని. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి 14, 15 వ ఆర్థిక సంఘాల ద్వారా పంచాయతీలకి పంపించిన రూ..8660 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించి తన సొంత అవసరాలకు వాడివేసుకుందని, కేంద్రం పంపిన నిధులు అన్నీ కూడా దారి మళ్లించి వేసిందని రాజేంద్రప్రసాద్ ఆరోపించినారు. లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణితో మా సర్పంచులను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతుందని, కేంద్రం పంపిన ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించి తన సొంత అవసరాలకు వాడుతుందని, వెంటనే ఆ నిధులను మా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేయకుంటే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు.

## జీఓ నెం 1 రద్దు చేసిన సందర్భంగా తెలుగు తమ్ముళ్లు సంబరాలు



శృంగవరపుకోట మండలం, శృంగవరపుకోట గ్రామంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో మండలం కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశంలో నేడు జీఓ నెం 1 రద్దు పైన సరోత్తర న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రతిపక్షాల గెలుపుగా అభివర్ణించారు. శృంగవరపుకోట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు సమక్షములో కేకు కట్ చేసి, తమ సంతోషాన్ని పంచుకొన్నారు. జీఓ నెం 1 నకలు కాపీ పత్రాలను చింపివేసి తెలుగు తమ్ముళ్లు ఆనందంతో సంబరాలు చేసుకొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మన నియోజకవర్గంలో ఈ నెల 18 తారీఖున జరగబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమములో భాగంగా బహిరంగ సభకు, రోడ్ షోకు శృంగవరపుకోట మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు అందరూ విజయవంతం చేయాలవలసిందిగా కోరారు.

## వైసిపి ప్రభుత్వ నేరాలు కప్పిపుచ్చే కుట్ర జీఓ నం.1



భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు గారు పత్రికా సమావేశం నిర్వహించి. వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి చీకటి జీఓ అయిన జీఓ నెం-1 అనేది అప్రకటిత ఎమర్జెన్సీ లాంటిదేనని రోడ్ షోలు సభలు పెంచిన పన్నులు చార్జీలు దోపిడీలు నవమోసాలు బయటపడతాయని భయంతో ప్రభుత్వ వ్యతిరేకతపై ప్రజల్లో వచ్చిన మార్పును తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సభలకు స్వచ్ఛందంగా ప్రజలు తండోపతండాలుగా తరలి రావడం చూసి జీర్ణించుకోలేక ఎప్పుడో గాంధీజీ నిర్వహించిన ఉప్పు సత్యాగ్రహాని అడ్డుకోవాలని ఉద్దేశంతో తీసుకువచ్చిన జీఓ నెం:1 ను మరలా అమలు చేయడం అనేది ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేననీ ,అయినా జీఓ నెం:1 లో చెబుతున్న పోలీస్ యాక్ట్ 1861 లో వచ్చింది కానీ 1859 లోనే మద్రాస్ ప్రెసిడెన్సీ పోలీస్ యాక్ట్ అమల్లోకి వచ్చింది అంటే ఈ చట్టం వచ్చిన రెండేళ్లకు ఆ పోలీస్ యాక్ట్ వచ్చింది అది మద్రాస్ ప్రేసిడెన్సి కి వర్తించదు అనే విషయం పోలీసు యాక్ట్ లోనే ఉంది సెక్షన్ 46 కూడా అదే విషయాన్ని చెబుతున్నప్పటికీ గుడ్డిగా స్వలాభాల కోసం యువ గళం ను ఆపడం కోసం అని ఆ యాక్ట్ ని లొసుగులతో తీసుకురావడం జరిగింది ఇదిలా ఉన్నా ఏపీలో సి ఆర్ పి సి అమలవుతుంది.

## లోకేష్ పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వంకు ఒణుకు మొదలైంది: కోండ్రు



మాజీ మంత్రి రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ నియోజక వర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర రెట్టింపు ఉత్సాహంతో ముందుకు అడుగులేస్తూ ఎన్నో కష్టాలు ఓర్చుకుని చిరునవ్వుతో జనం సమస్యలపై గళమెత్తుతూ ముందుకు సాగుతోన్న లోకేష్ పాదయాత్ర 100వ రోజుకు చేరువకు దగ్గరలో ఉన్న సంధర్భంగా లోకేష్ పాదయాత్రకు సంఘీభావం వ్యక్తం చేస్తూ నాడు రాజాం,రేగిడి,వంగర, సంతకవిటి మండలం, గ్రామీణ ప్రాంతాల నాయకులు కార్యకర్తలు అభిమానులు బూరాడ జంక్షన్ నుండి బొబ్బిలి రోడ్డులో గల పోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవాలయం వరకు భారీగా పాదయాత్ర నిర్వహించాలని కోండ్రు మురళీమోహన్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోండ్రు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వంకు ఒణుకు మొదలైందన్నారు. రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

## చంద్రబాబు పర్యటనపై టిడిపి నాయకులు సమావేశం

కొత్తవలస మండలము తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యాలయంలో కొత్తవలస మండల ప్రధాన కార్యదర్శి కనకాల శివ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ టీడీపీ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్ మాట్లాడుతూ ఈ నెల 18 తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మన నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమములో భాగంగా బహిరంగసభా కు కొత్తవలస మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలన్నారు.

## నిడిగట్టు లో ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కోళ్ల దంపతులు



లక్కవరపుకోట మండలం, గనివాడ పంచాయితీ పరిధిలో ఉన్న నిడిగట్టు గ్రామంలో శ్రీశ్రీశ్రీ బోని దేముడమ్మ ఆలయ ప్రతిష్టాపనలి మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ హాజరయ్యారు. అనంతరం ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారా గోత్రనామాలు, వేద మంత్రాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కోళ్ల దంపతులకు పూలమాలలు వేసి, పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్కవరపుకోట మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకులు మల్లు నాయుడు, మాజీ జడ్పీటిసి కరెడ్ల ఈశ్వరరావు, చొక్కాకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనపై టిడిపి నాయకులు సమావేశం



కొత్తవలస మండలము తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యాలయంలో కొత్తవలస మండల ప్రధాన కార్యదర్శి కనకాల శివ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ టీడీపీ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్ మాట్లాడుతూ ఈ నెల 18 తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మన నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమములో భాగంగా బహిరంగసభా కు కొత్తవలస మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరిని తీసుకోని రావలసిందిగా కోరారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జీవో నెం.1 ని హైకోర్టు కొట్టివేయడం జగన్‌కి చెంపపెట్టు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జగన్ బ్రిటీష్ కాలం నాటి జీవోను తెరపైకి తీసుకొచ్చారు. ఇది ప్రజా విజయం.

- వర్ల రామయ్యా, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు

## జీఓ నెం1 ను కొట్టివెయ్యడం ఆంధ్రా ప్రజల విజయం: కోండ్రు



ప్రజలను, ప్రతిపక్షాలను, ప్రజాసంఘాలను, ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై గొంతెత్తకుండా చేయాలనే దురుద్దేశంతో వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన జీఓ నెం 1ను హైకోర్టు కొట్టివేసియడం ప్రజా విజయం అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు. అప్రజాస్వామిక బద్ధంగా ఉన్న జీవో నెంబర్ 1ని జారీ చేసిన వైసీపీ ప్రభుత్వంను హైకోర్టు కొట్టి వేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దేశంలో అంతిమంగా గెలిచేది అత్యున్నతమైన అంబేద్కర్ రాజ్యాంగమే అన్నారు.ఒక నియంతగా ప్రజా స్వేచ్ఛను హరించే సీఎం జగన్ మోహన్ రెడ్డి కి ఇదో చెంపపెట్టు అన్నారు. ఇది ప్రజా విజయం గా గర్వించదగ్గ విషయం అని కోండ్రు మురళీమోహన్ అన్నారు.

## జీవో 1 కొట్టివేతతో న్యాయం గెలిచింది: పాతర్ల రమేష్



రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను జీవో నెంబర్-1 హరిస్తుందని హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టుని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సభలు సమావేశాలు రోడ్డు షోలు ర్యాలీలపై ఏపీ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ తీసుకొచ్చిన జీవో 1ని హైకోర్టు కొట్టివేయడం హర్షణీయమన్నారు. జగన్ రాక్షస పాలనపై ప్రజాస్వామ్యం గెలిచిందని, రాజారెడ్డి రాజ్యాంగానికి కాలం చెల్లిందన్నారు. జగన్ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని కోరారు. జీవో నెంబర్ -1ను అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో చంద్రబాబు, లోకేష్‌ల రోడ్ షోలను, పాదయాత్రలను ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేసిందన్నారు. కాలం చెల్లిన జీవోలతో కసాయి పనులు ప్రభుత్వం చేస్తుంటే, ప్రజలు తిరుగుబాటు చేయకపోయినా ధర్మాసనాలు చూస్తూ ఊరుకోవనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించు కోవాలన్నారు. న్యాయ వ్యవస్థను తక్కువగా అంచనాలు వేస్తే గుణపాఠాలు తప్పు వని జగన్ ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిదని పాతర్ల రమేష్ హితవు పలికారు.

## వైసిపి ప్రభుత్వ నేరాలు కప్పిపుచ్చే కుట్ర జీఓ నెం.1



భీమిలి నియోజకవర్గం టీడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు భీమిలి నియోజకవర్గం టీడిపి కార్యాలయంలో భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పత్రికా సమావేశంలో వైసిపి ప్రభుత్వ నేరాలు కప్పిపుచ్చే కుట్ర జీఓ నెం.1, వైసిపి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి చీకటి జీఓ అయిన జీఓ నెం-1 అనేది అప్రకటిత ఎమర్జెన్సీ లాంటిదేనని రోడ్ షోలు సభలు పెంచిన పన్నులు చార్జీలు దోపిడీలు నవమోసాలు బయటపడతాయని భయంతో ప్రభుత్వ వ్యతిరేకతపై ప్రజల్లో వచ్చిన మార్పును తట్టుకోలేక టిడిపి నిర్వహిస్తున్న సభలకు స్వచ్ఛందంగా ప్రజలు తండోపతండాలుగా తరలి రావడం చూసి జీర్ణించుకోలేక ఎప్పుడో గాంధీజీ నిర్వహించిన ఉప్పు సత్యాగ్రహాని అడ్డుకోవాలని ఉద్దేశంతో తీసుకువచ్చిన జీఓ నెం:1 ను మరలా అమలు చేయడం అనేది ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేననీ ఆయన వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు వాక్ స్వాతంత్రం భావవ్యక్తీకరణ స్వాతంత్రం సమావేశాలకు స్వేచ్ఛలను కాలరాస్తూ ఈ జగన్ రెడ్డి ప్రవర్తిస్తున్న తీరును ప్రజలు గమనించారని ఈ వైసిపి ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు మూడో వార్డు ఉపాధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్ అధికార ప్రతినిధి కాసరపు ఎల్లాజీ టి ఎన్ టి యు సి అధ్యక్షులు వెయ్యిపు పోతురాజు రమణ నర్సింగ్ రావు పోలిరాజు వాడముదుల రాంబాబు దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 1 రద్దుపై హర్షం: ముద్దరబోయిన



జీవో నెంబర్ 1 రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంపై నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శాసనసభ్యులు ముద్దరబోయిన. వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జీవో నెంబర్ ఒకటి రద్దు నేపథ్యంలో టిడిపి శ్రేణులు బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశాయి. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జగన్ రెడ్డి బ్రిటీష్ కాలం నాటి జీవోను తెరపైకి తీసుకొచ్చారన్నారు. మద్రాస్ ప్రెసిడెంట్ సంబంధం లేని జీవో ను చట్ట వ్యతిరేకంగా అమల్లోకి ఎలా తీసుకొస్తారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిషేధాలను అమలు చేయాలని చూసినా రాష్ట్ర ప్రజలు మాత్రం ఇదేం ఖర్మ మన రాష్ట్రాన్ని కార్యక్రమాన్ని,యువగళం పాద యాత్ర కార్యక్రమాలకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. దీంతో జగన్ రెడ్డికి ఓటమి భయం వెంటాడుతుందని ముద్దరబోయిన అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకట రెడ్డి . రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి తలపంటి రాజశేఖర్, కౌన్సిలర్ దాసరి స్వామి .రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శి గద్దె రఘుబాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం.1 రద్దు జగన్‌కు చెంపపెట్టు: అచ్చెన్నాయుడు



జీవో నెం.1 ని హైకోర్టు కొట్టివేయడం జగన్‌కి చెంపపెట్టు. ఇది ప్రజా విజయం. జగన్ ఎన్ని జోవోలు తెచ్చినా టీడీపీ జెండాలోని నూలు పోగును కూడా పీకలేరని మేం నాడే చెప్పామని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా హక్కులను భంగం కలిగించే ఇటువంటి నల్ల చట్టాలు న్యాయస్థానాల ముందు నిలబడవు. జగన్ లాంటి వ్యక్తి సీఎంగా అయితే పరిస్థితి ఎలా ఉంటుందో ముందుగా ఊహించే రాజ్యాంగ పెద్దలు న్యాయవ్యవస్థను ఏర్పాటు చేశారు. న్యాయస్థానాలు లేకుంటే జగన్ ఈ పాటికి రాష్ట్రాన్ని అమ్మేసేవారు. తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న జగన్ ని ఇంటికి పంపితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు.

## యనమల రామకృష్ణుడుకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి వర్యులు, శాసనమండలి ప్రతి పక్షనేత యనమల రామకృష్ణుడు పుట్టిన రోజు సందర్భంగా టీడీపి పొలిట్బ్యూరో సభ్యులు పెద్దాపురం శాసన సభ్యులు చినరాజప్ప, జిల్లా పార్లమెంటు అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ సీటీ మాజీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు, పిఠాపురం మాజీ శాసన సభ్యులు ఎస్ విఎస్ వర్మ, కాకినాడ రూరల్ మాజీ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్, బండారు అప్పలనాయుడు, రాష్ట్ర కార్యదర్శి మీసాల రాజు, కాకినాడ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పేరాబత్తుల రాజశేఖర్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే బాబా, వాసిరెడ్డి ఏసుదాసు, అల్లుమల్లు విజయ్ కుమార్ తదితర నాయకులు యనమలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ఓటమి భయం: చిన రాజప్ప



వచ్చే ఎన్నికల్లో వైసిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయమన్న భయంతో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతున్నట్లు ఉందని మాజీమంత్రి, టీడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు చిన్నరాజప్ప ఒక ప్రకటనలో విమర్శించారు. పవన్ కళ్యాణ్ పొత్తుల గురించి మాట్లాడితే వైసీపీ నాయకులకు వెన్నులో వణుకు పుడుతుందన్నారు. లోకేష్ యాత్రకు వారాహికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయంగా ఎవరి వ్యూహాలు వారికి ఉంటాయి. ప్రతిపక్షాలు కూడా మీరు చెప్పినట్టే వినాలా అని అన్నారు. పొత్తులు కుదురితే తమకు అడ్రెస్స్ వుండదనే మంత్రి అమర్నాథ్ భయపడుతున్నాడమి అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జీవో నెంబర్ 1 ను కొట్టి వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపదెబ్బ లాంటిది

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

## కాకాణీ దమ్ముంటే లస్కర్లకు జీతాలు ఇప్పించు: సోమిరెడ్డి



నెల్లూరులోని ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో జీతాల కోసం నిరసన చేపట్టిన లస్కర్లకు సంఘీభావం తెలిపిన సందర్భంగా మీడియాతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రైతుల కోసం సాగునీటి పారుదలను పర్యవేక్షిస్తూ రేయింబవళ్లు శ్రమించే లస్కర్లకు 22 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గం జిల్లాలో 347 మంది లస్కర్లు ఉండాల్సివుండగా 40 మంది రెగ్యులర్ ఉద్యోగులుగా సేవలందిస్తున్నారు. 223 మంది కాంట్రాక్టు విధానంలో నెలకు రూ.10,500 జీతంతో పనిచేస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు నెల జీతం రూ.70 వేలు అయితే కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చేది రూ.10,500 మాత్రమే 22 నెలలుగా జీతాలు చెల్లించకపోతే ఆ లస్కర్ల కుటుంబాలు బతికేదెట్లా జీతాలు ఇప్పించమని కోరుతూ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి దగ్గరకు ఒకసారి వెళితే చూస్తామన్నారంట..రెండో సారి వెళితే ఇంకేం పనిలేదా అని అన్నారంటూ ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు రావూరి రాధా కృష్ణమ నాయుడు, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, గుమ్మడి రాజా యాదవ్, అజయ్ కుమార్,నాగేశ్వరరావు, గంగపట్నం రమణయ్య, వెంగయ్య, షాజహాన్, కాంగ్రెస్ రైతు సంఘం నాయకులు వేటూరి శ్రీనివాసులు రెడ్డి, ఏ.ఐ.టి.వి.సి. మున్నా తదితరులు పాల్గొన్నారు.

## జీఓ నంబర్ -1 రద్దు ప్రజా విజయం:పాశీం



జీఓ నంబర్ -1 రద్దు పై నాయకులు కార్యకర్తలతో కలసి మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ షోలు, సభల ద్వారా, పెంచిన పన్నులు చార్జీలు, దోపిడీలు, నవమోసాలు, బయటపడతాయని భయంతో జీవో 1ను జగన్ తీసుకువచ్చారు. జగన్ వారి తల్లి, చెల్లి తండ్రిల పాదయాత్రలకు చంద్రబాబు ప్రభుత్వం భద్రత కల్పించింది. జగన్ పాదయాత్రలో 8 మంది చనిపోయిన వారి పాదయాత్రలను చంద్రబాబు గారు నిలుపుదల చేస్తూ అక్రమ జీఓలను జారీ చేయలేదు. సభలు,ర్యాలీలు పెట్టకూడదు అంటూ జీవో ఇచ్చిన వెంటనే రాజమండ్రిలో పెద్ద ఎత్తున ర్యాలీలో సభలు ఏర్పాటు చేయడం నియంత విధానానికి నిలువుటద్దమన్నారు. జగన్ రెడ్డి తన పాలనలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి పాత్ర వేసి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రతిపక్షాలపై నిర్బంధాలు అరెస్టులు అక్రమ కేసులు పాదయాత్రలు ర్యాలీలపై నిషేధం విధిస్తూ నియంతల ప్రవర్తిస్తున్నాడని వ్యాఖ్యానించారు.

## జీఓ నెంబర్ 1 రద్దుపై టిడిపి నేతలు సంబరాలు



వెంకటాచలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 1ను హైకోర్టు కొట్టి వేయడం పై సంబరాలు జరుపుకున్న టీడీపీ నేతలు కేక్ ను కట్ చేసిన అనంతరం భారీ ఎత్తున బాణసంచా కాల్చిన సంబరాలు చేసుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు మెదరమెట్ల కోదండయ్య నాయుడు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వలిపి మునుస్వామి మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1 ను హైకోర్టు కొట్టి వేయడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులను వ్యతిరేకించడమే జీవో నెంబర్ 1



జగన్ మోహన్ రెడ్డి స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ను డ్రగ్సాంధ్రప్రదేశ్ గా ఖబ్జాంధ్రప్రదేశ్ గా మార్చేశారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిది పఠాన్ సాజిర్ ఖాన్ ఆంధ్ర రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలన్న, అగ్రగామిగా నిలవాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధులు సాజిర్ ఖాన్ కువ్వారపు బాలాజీ లు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బ్రిటీష్ కాలం నాటి జీవోను తీసుకొచ్చారని, వాక్ స్వేచ్ఛను హరించే, ఆర్టికల్ 19 కు వ్యతిరేకంగా ఉన్న జీవో నెంబర్ వన్ ను ఉన్నత న్యాయస్థానం రద్దు చేయడం హర్షదాయకం అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ ను జగన్ మోహన్ రెడ్డి డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్ గా దోపిడీ ఆంధ్రప్రదేశ్ గా, కబ్జా ఆంధ్ర ప్రదేశ్ గా, లిక్కర్ ఆంధ్ర ప్రదేశ్ గా మార్చేశారనీ, నేస్తమాలు న్యాయం జరుగుతుంది కాబట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఇంకా సుభిక్షంగా ఉన్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రం శస్యశ్యామలంగా ఉండాలన్న, అగ్రగామిగా నిలవాలన్న, అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్న నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
cmews.tdp@gmail.com

## జీవో నెం1 రద్దు జగన్‌కి చెంపపెట్టు: శ్రీకాంత్



కందుకూరు, జీవో నెంబర్ ఒకటి కోర్టు రద్దు చేయడం నిరంకుశ ముఖ్యమంత్రి జగన్‌కి చెంపపెట్టు లాంటిది అని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. జీవో నెంబర్ ఒకటీ రద్దు పై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వానికి కోర్టులు ఎన్నిసార్లు చివాట్లు పెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని అన్నారు. ప్రజాస్వామ్యంలో జగన్ లాంటి నిరంకుశ ముఖ్యమంత్రి వస్తారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఊహించి రాజ్యాంగంలో పౌర హక్కులు భద్రపరిచారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు కుయుక్తులు పన్నినా రాబోవు ఎన్నికల్లో ప్రజలు జగన్ కి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని జీవో నెంబర్ ఒకటిపై ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## జగన్ తిరోగమన పాలనలో గిరిజన విద్యావ్యవస్థ కుదేలు: తిరుమలశెట్టి



రాష్ట్రంలో జగన్ తిరోగమన పాలనలో గిరిజన గురుకులాల విద్యావ్యవస్థ కుదేలు అయ్యింది. దీనికి నిదర్శనం మొన్న వచ్చిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత శాతం దారుణంగా పడిపోయిందని బాపట్ల పట్టణం లోని స్థానిక జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఎస్ టి సెల్ తిరుమలశెట్టి శ్రీను నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 128 గిరిజన గురుకుల పాఠశాలలో రమారమి 40 పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం 40 శాతం లోపు పాస్ కావటం ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణి. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తక్షణమే తమ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రతి గిరిజన ఆడబిడ్డలకు ఎలాంటి నిబంధనలు , కొర్రీలు లేకుండా అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో చుక్కా పాలారాజ్, బాలిగ శ్రీనివాసరావు , ఇండ్ల శ్రీనివాసరావు, నంబూరి ఏడుకొండలు, మహిమరాజు, పొన్నరుసు వెంకటేశ్వర్లు,పోలయ్య, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.



జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెం1 రద్దు పై హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్చార్జ్ డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి టీడీపీ నాయకులు కలిసి సంబరాలు

చైతన్యరథం

https://www.telugudesam.org/



రైతుల పేద ప్రజలకు కన్నీళ్లు తెప్పించడమే వైసిపి ప్రభుత్వం సాధించిన ప్రగతి, అకాల వర్షాలతో సతమతమౌతున్న రైతులను హేళన చేస్తున్న సైకో పాలన

- పరిటాల సునీత, మాజీ మంత్రి

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: టిఎన్ఎస్ఎఫ్



శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ సూపరింటెండెంట్‌కు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12 నుండి పాఠశాలలు పునః ప్రారంభంకానున్న నేపథ్యంలో, కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు సమస్యల మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు పాటించడం లేదు. జిల్లా పరిధిలో గుర్తింపులేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ మరియు కార్పొరేట్ కళాశాలలో 25% సీట్లను ఎస్సీ, ఎస్టీ ,బిసి ,మైనారిటీ, అగ్రవర్ణ పేదలకు కేటాయించాలంటూ టిఎన్ఎస్ఎఫ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు కురుబ జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్మాన్ ఖాన్, పుట్టపర్తి నియోజకవర్గం అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి వినయ్ , పార్లమెంట్ ప్రోగ్రామింగ్ కమిటీ కోఆర్డినేటర్ వెంకటాపురం అభి, పార్లమెంట్ కార్యదర్శి గణేష్ చౌదరి , ఉపాధ్యక్షుడు శబరీష్ నాయుడు, అధికార ప్రతినిధి హరీష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాబు తారక్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి తొత్తుగా వ్యవహరిస్తున్న ఎస్పీపై టీడీపీ నేతలు ఫైర్



బలిజ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తప్పుడు కేసులు నమోదు చేయించడం సిగ్గు చేటు, ట్రాక్టర్ కేసులో వెళ్ళిన మహిళ సంతకం తీసుకొని కార్పొరేటర్ నరేంద్ర పై తప్పుడు అత్యాచార కేసు నమోదు చేశారు. ఎస్పీ అన్బురాజన్ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదన్నారు. తప్పుడు కేసుని తెలిసి కూడా ఎస్పీ సహకరించడం సరికాదన్నారు. వివేకా హత్య కేసు కాలయాపన కావడానికి ఎస్పీనే కారణమన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు తో కలవడం ఆ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసుకొని తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఆ సామాజిక వర్గం ఓట్లు రావనే పోలీసులను అడ్డం పెట్టుకొని బెదిరింపులకు దిగుతున్నారు. ఎస్పీ అన్బురాజన్ వైసీపీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారు. పోలీసులను అధికారులను అడ్డం పెట్టుకొని జగన్ ఎంతకైనా తెగబడుతున్నారు. ఎస్పీ తీరు మార్చుకోకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

## కొత్తచెరువులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు టౌన్ గాంధీ నగర్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు102 కుటుంబాల ఇంటికి వెళ్లి వారి సమస్యలు గూర్చి వివరించగా నాగుల కట్ట దగ్గర చెత్తచెదారం శుభ్రం చేయట్లేదని, డ్రైనేజీ సమస్యలు, స్టోర్ బియ్యం ఇవ్వకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఈ 102కుటుంబాల తరపున 165మిస్డ్ కాల్స్ 9261292612 నెంబర్ కి ఇచ్చారు. ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే రాబోయే 2024 టిడిపి గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాలక్క శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, రాజు, సుధాకర్, నాగమణి, శ్రీనివాస చౌదరి, సురేష్ నాయుడు, గాజులు చంద్రమోహన్, మైలేపల్లి శివ, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ -1 కొట్టివేత రాక్షస పాలనపై రాజ్యాంగం సాధించిన గొప్ప విజయం



ఏపీ హైకోర్టు జీవో నెంబర్ -1ని కొట్టివేయడం, రాక్షసపాలనపై, రాజారెడ్డి రాజ్యాంగంపై సాధించిన విజయమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రజలు గొంతునొక్కి మాట్లాడే స్వేచ్ఛని హరించేందుకు తీసుకొచ్చిన జీవో -1ని రద్దు చేయడం హర్షనీయమన్నారు. ఈ మేరకు పూతలపట్టు నియోజకవర్గం తవనంపల్లి మండలంలో మిఠాయిలు పంచుకుని ఆనందరం వ్యక్తం చేశారు. ప్రజలను నోరు ఎత్తకుండా చేసి పరిపాలన సాగించాలన్న! జగన్మోహన్‌రెడ్డి కుట్రని న్యాయస్థానం భగ్నం చేయడం అభినందనీయమన్నారు. జీవో నెంబర్-1, పోలీస్ యాక్ట్ 30కి విరుద్ధమని, ఇది ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చని, ఇది దేశంలో ఏ రాష్ట్రము విడుదల చేయని జి.ఓ అని, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు ఎంత చెప్పినా వినకుండా జగన్మోహన్ రెడ్డి మూర్ఖంగా వ్యవహరిస్తూ తీసుకొచ్చిన జీవో -1ని హైకోర్టు కొట్టివేయడం శుభపరిణమామన్నారు.

## బలిజలపై కమలాపురం ఎమ్మెల్యే కక్ష సాధింపు

- టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి హరి ప్రసాద్ -



టిడిపి జిల్లా కార్యాలయంలో బలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమలాపురంలో ఓ వ్యక్తి హత్యకు గురి కావడంతో పోలీసులు కొందరిపై విచారణ చేశారన్నారు అందులో బలిజ సామాజిక వర్గానికి చెందిన దాది రామయ్య నీలం నాగేంద్ర లు ఉన్నారన్నారు దీంతో తాము తమ పార్టీ నేత పుత్త నరసింహారెడ్డి తో కలిసి ఎస్పీ దగ్గరికి వెళ్లి వారిద్దరికీ ఎటువంటి సంబంధం లేదని వివరించామన్నారు వారి పేర్లను తొలగిస్తామని చెప్పారన్నారు అయితే బలిజలపై కక్ష కట్టిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఎస్పీ పై ఒత్తిడి తేవడంతో సంబంధం లేని రామయ్య నరేంద్ర లపై హత్య కేసు నమోదు చేయించి రిమాండ్ కు తరలించి అక్రమ కేసులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

## పల్లె పల్లెకు ఎన్టీఆర్ సంజీవని



హిందూపురం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని ఆరోగ్య రథం సేవలో భాగంగా హిందూపురం మునిసిపల్ 34వ వార్డు క్లస్టర్ 3 మేళాపురం బైలంజినేయ దేవస్థానం ఎదురుగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ అధ్యక్షుడు సయ్యద్ నజీర్ అహ్మద్ ,వార్డు ప్రెసిడెంట్ నూర్ బాషా, 53 బూత్ ఇంఛార్జి ఈడిగా సూరి, అమీర్జన్,మక్బూల్ నబిరసూల్ తదితరులు పాల్గొన్నారు.



కమలాపురం సబ్ జైల్లో ఉన్న నాయకులు పల్లె రామసుబ్బారెడ్డిని, కాపు నాయకులు దాది రామయ్యని, నీలం నరేంద్రని పరామర్శించిన టిడిపి యువ నాయకులు పుత్తా చైతన్యరెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డి తదితరులు

## ధర్మవరంలో వైసిపి దాడులపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి వినతి



ధర్మవరం పట్టణంలో 31వార్డ్ వాల్మీకి. వీరయ్య ఇంట్లోకి చొరబడి తనపై, భార్యపై వైసీపీ రౌడీలు దాడి చేశారు. ఈ దాడిని ప్రెస్ మీట్ పెట్టి ఖండించి, తరువాత ధర్మవరం డిఎస్పి ఆఫీస్ కి వెళ్లి కొత్తగా వచ్చిన డీఎస్పీని కలిసి ధర్మవరం నియోజకవర్గంలో ఇలాంటి దాడులు తరచుగా జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే వాల్మీకులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని తెలియజేశారు.

## రైతుల రుణాల వడ్డీతో మాత్రమే నవీకరణ చేయాలి



రైతుల ఇబ్బందుల దృష్ట్యా పంట రుణాలను అసలు లేకుండా వడ్డీతో మాత్రమే నవీకరణ చేయాలని మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ కెనరా బ్యాంక్ గుడిబండ మేనేజర్, సిబ్బందితో మాట్లాడి వడ్డీతో నవీకరణ చేయాలని దానికి మేనేజర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దనకుంటప్ప ప్రధాన కార్యదర్శి ప్రకాష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందికొట్కూరు నియోజకవర్గంలో యువనేతకు నీరాజనాలు

- రైతులు, రైతు కూలీలు, ఉపాధి హామీ కూలీల కష్టాలు విన్న లోకేష్
- శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గంలో యువనేతకు ఘనస్వాగతం







అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా 97వరోజు నందికొట్కూ నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించిన యువనేత నారా లోకేష్ కు జనం నీరాజనాలు పలికారు. దారిపొడవునా ప్రజలు యువనేతకు నీరాజనాలు పడుతూ తాము ఎదుర్కొంటున్న కష్టాలు చెప్పుకున్నారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి కష్టాలు తీరుస్తుందని చెప్పి యువనేత ముందుకు సాగారు. బన్నూరు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర... కృష్ణారావుపేట, రుద్రవరం, పాములపాడు, కంభాలపల్లి, ఎర్రగూడూరు మీదుగా శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రవేశించింది. శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గ శివార్లలో యువనేతకు అపూర్వ స్వాగతం లభించింది. శ్రీశైలం ఇన్ చార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నేత ఏరాసు ప్రతాపరెడ్డి, పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున యువనేతకు ఎదురేగి స్వాగతం పలికారు. పాములపాడులో ఎస్సీలతో













సమావేశమైన యువనేత లోకేష్ వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, మైనారిటీలు యువనేతకు ఎదురేగి తమ సమస్యలను తెలియజేశారు. 97వరోజు యువనేత లోకేష్ 16.5 కి.మీ పాదయాత్ర చేశారు ఇప్పటివరకు 1239.5 కి.మీ. మేర పాదయాత్ర పూర్తయింది. శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గంలోని క.స్టార్ గోడౌన్స్ వద్ద విడిది కేంద్రంలో యువనేత బసచేశారు.

**యువనేత ఎదుట వివిధ వర్గాల సమస్యలు:**

**పెన్షన్ తీసేసి నా తండ్రి ప్రాణాలు తీశారు!**

**-సుద్దమల్ల మనోహర్, జూటూరు.**

నిష్కారణంగా నా తండ్రి పెన్షన్ తీసేయడంతో మనస్థాపం చెంది గత ఏడాది జూన్ లో నా తండ్రి చనిపోయాడు. ఆ తర్వాత ఇప్పటివరకు మా అమ్మ నాగమ్మకు పెన్షన్ ఇవ్వలేదు. కారణం అడిగితే పొలం ఉందని చెబుతున్నారు. మా అమ్మ పేరిట 60 సెంట్లు పొలం ఉంది. ఆమకు ఏ ఆధారం లేదు. నా బిడ్డకు అమ్మఒడి కూడా తీసేశారు. ఇంతటి దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఇదివరకెన్నడూ చూడలేదు.

**50మంది ఉంటే ఇద్దరికే స్కీమ్ ఇచ్చారు**

**-లింగస్వామి, పాములపాడు.**

మా గ్రామంలో 50మంది రజకులం ఉన్నాం. కేవలం ఇద్దరికి మాత్రమే ప్రభుత్వ సాయం రూ.10వేలు అందింది. కారణం అడిగితే ల్యాండ్రీ షాపు ఉంటేనే స్కీమ్ వర్తిస్తుందని చెబుతున్నారు. ఇంటివద్ద కులవృత్తి చేసుకునే మాకు షాపులు ఎలా ఉంటాయి? నిత్యావసవస్తువుల ధరలన్నీ పెరిగిపోయాయి. సామాన్యుడు బతికే పరిస్థితి లేదు. ఇంతటి చెత్తప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు.





# ఉపాధి హామీ కూలీ రేట్లు పెంచేందుకు కృషి

## కేంద్రంతో మాట్లాడతామని నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ పనులకు కూలీరేట్లు పెంచేలా కేంద్రంతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం జూటూరు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో కాల్వగట్ల పనులు చేస్తున్న కూలీలను యువనేత లోకేష్ కలుసుకొని, వారి కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి అనే ఉపాధి కూలీ మాట్లాడుతూ మా గ్రామంలో 50మంది ఈ పని చేస్తున్నాం. ఉదయం 6కి ఒకసారి, 11 కు ఒకసారి ఫేస్ రికగ్నిషన్ కోసం ఫోటోలు దిగాలని నిబంధన పెట్టారు. ఫేస్ రికగ్నేషన్ లేకపోతే డబ్బులు రావంటూ వేధిస్తున్నారు. గతంలో వేలిముద్ర వేస్తే సరిపోయేది. ఉదయం 6గంటల నుంచి 11.30వరకు ఫుల్ టైమ్ కూలీల మాదిరి మాతో పనులు చేయిస్తున్నారు.



వారమంతా కష్టపడితే రూ.700 నుంచి 900 ఇస్తున్నారు. దాదాపు మధ్యాహ్నం దాకా మాతో పనులు చేయించడం వల్ల ఇంటివద్ద పిల్లలకు భోజనం కూడా వండి పెట్టలేకపోతున్నాం. బయట రేట్లేమో చుక్కలనంటుతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు బిల్లు భారీగా పెరిగిపోయాయి. ఇలాగైతే మేమెలా బతకాలని ఉపాధి కూలీలు ఆవేదన చెందారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జనానికి ముఖం చూపించకుండా నాలుగేళ్లుగా తాడేపల్లి ప్యాలెస్ తొంగున్న సైకో సిఎం...ఉపాధి కూలీలకు పేస్ రికగ్నషన్ అడగడం దుర్మార్గం. వైసిపి నాయకులు ఉపాధి హామీ కూలీలను సైతం వదలకుండా జలగల్లా దోచుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దేశం మొత్తమ్మీద అత్యధికంగా ఎపిలోనే రూ.261 కోట్లరూపాయలు దుర్వినియోగమైనట్లు కేంద్ర గణాంకాలు చెబుతున్నాయి. టిడిపి హయాంలో ఉపాధి హామీ పనులు నిర్వహించే ప్రదేశాల్లో మంచినీరు, మజ్జిగ, టెంట్లు ఏర్పాటుచేశాం. దూరం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రవాణా చార్జీలను సైతం ప్రభుత్వమే ఇచ్చేలా చేశాం అని లోకేష్ వెల్లడించారు.



# కల్తీ విత్తన మాఫియాపై ఉక్కుపాదం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కల్తీ విత్తనాల మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం కృష్ణారావుపేటలో పత్తిరైతును యువనేత లోకేష్ కలిసి ఆయన సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సాయిబాబు మాట్లాడుతూ నాకున్న 3.5ఎకరాల్లో పత్తిపంట వేస్తున్నాను. నాలుగేళ్లుగా వరుస నష్టాలే వస్తున్నాయి. లక్షరూపాయలు ఖర్చవుతుంటే కనీసం పెట్టుబడులు కూడా రావడం లేదు. అకాల వర్షాల వల్ల పంట దెబ్బతింటే ఇటువైపు ముఖం చూపించిన వారు లేరు. ప్రభుత్వం నుంచి విత్తనాలు, పంటల బీమా, సబ్సిడీలు ఏవీ రావడం లేదు. నకిలీ విత్తనాల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నాం. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆత్మహత్యలే శరణ్యం అని లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కల్తీ విత్తనాల మాఫియా పేట్రేగిపోతోంది. జగన్ అధికారంలోకి వచ్చాక అప్పుల పాలై 3వేలమందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతుల సగటు అప్పులో ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో మొదటిస్థానంలో ఉంది. ఎపి సీడ్ కార్పోరేషన్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరఫరా చేస్తాం. పెట్టుబడులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చాక గతంలో అమలుచేసిన సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం రుద్రవరం మైనారిటీలు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం పేద ముస్లిం యువతుల వివాహానికి దుల్హన్ కింద రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందించింది. కానీ ఈ ప్రభుత్వం దుల్హన్ పథకాన్ని నిర్వీర్యం చేసింది. దుల్హన్ పథకానికి అర్హులు కావాలంటే కఠినమైన షరతులు పెట్టింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని అమలు చేయాలి. ముస్లింలపై ఈ ప్రభుత్వం వచ్చాక దాడులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయి. వాటిని అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి. ముస్లిం విద్యార్థులకు ఉర్దూను ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అమలు చేయాలి. ఉర్దూ టీచర్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి మండలంలో ముస్లింలకు కమ్యూనిటీ భవనం, షాదీఖానాలు నిర్మించాలి. స్మశానాలు, మసీదుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముస్లింల అభివృద్ధికి టీడీపీ ప్రవేశపెట్టిన 10 సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసింది. టీడీపీ అయిదేళ్లలో దుల్హాన్ పథకం కింద 32.722 మందికి రూ. 163.61 కోట్లు ఇవ్వగా, వైసిపి ప్రభుత్వం వచ్చాక 300మందికి కూడా పథకాన్ని అమలుచేయలేదు. పేద ముస్లిం కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని ఆనాడు దుల్హాన్ పథకాన్ని ప్రవేశపెట్టాం. కానీ తాను అధికారంలోకి వస్తే లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ మాటతప్పి, మడమతిప్పారు. టీడీపీ వచ్చాక అడ్డగోలు నిబంధనలు తొలగించి దుల్హాన్ పథకాన్ని తొలగిస్తాం. జగన్ ప్రభుత్వం ముస్లింలను పనిగట్టుకొని వేధింపులకు గురిచేస్తోంది. తాజాగా మదనపల్లిలో అక్రమ్ అనే మైనారిటీని సోదరుడ్ని పులివెందుల బ్యాచ్ వెంటాడి పొట్టనబెట్టుకుంది. వైసీపీ వచ్చాక ముస్లింలపై 50కి పైగా అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు జరిగినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. షాదీఖానాలు, ఖబరిస్థాన్ లు, మసీదుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# వ్యవసాయ, అనుబంధ రంగాలకు ప్రోత్సాహం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చాక వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం తూములూరు గ్రామప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు ఈ ప్రభుత్వం బిల్లులు ఇవ్వడం లేదు. మంచి నీటి సరఫరాకు అదనంగా ట్యాంకర్లు నిర్మించాలి. వ్యవసాయానికి అనుబంధ పరిశ్రమగా కోళ్లు, పాడి పెంపకాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు 98, 68 జీవోలు అమలు కావాలి. మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించి, మరుగుదొడ్లను నిర్మించాలి. గతంలో ప్రాథమిక పాఠశాలకు ప్రహరీగోడ మంజూరైంది. దాని పక్కన పంటకాలువకు సమాంతరంగా 200 మీటర్ల సైడుకాల్వను నిర్మించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ, విద్యుత్ సౌకర్యం కల్పించాలి. పాములపాడు నుండి మా గ్రామానికి రోడ్లవెంట వీధిలైట్లు కల్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. పేదల ఇళ్లకు కేంద్రం ఇచ్చే నిధులను కూడా ఈ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు 98,68 జీవోలను ఇప్పటికీ అమలుచేయకపోవడం బాధాకరం. అధికారంలోకి వచ్చాక శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయంచేస్తాం. వ్యవసాయానికి అనుబంధంగా టీడీపీ హయాంలో సబ్సిడీలో గేదెలు, పశుగ్రాసం, దాణా అందించాం. షెడ్ల నిర్మాణానికి రూ.లక్ష సబ్సిడీ అందించాం.



పంచాయతీలకు రూ.8600 కోట్ల నిధులను జగన్ రెడ్డి దారి మళ్లించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం. ఇంటింటికీ కుళాయి, మరుగుదొడ్డి అందించే కార్యక్రమాలను చేపడతాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# అధికార 'అహం' కు హైకోర్టు 'చెక్'

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ గానే భావించవచ్చు. ప్రభుత్వ ఏకపక్ష పోకడలు. ప్రశ్నించే వారిని నియంత్రించాలన్న అహంకార పూరిత ధోరణులకు హై కోర్టు తీర్పు ' చెక్ ' పెట్టినట్టయింది. ఈ జీవో రాజ్యాంగ ప్రసాదిత పౌర హక్కులకు భంగం కలిగించేదిగా వున్నందున కొట్టి వేయాలంటూ వివిధ రాజకీయ పార్టీలు. ప్రముఖులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. టిడిపి నాయకుడు కొల్లు రవీంద్ర. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లతో పాటు తెలుగుదేశం పార్టీ లో చేరక ముందు మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తదితరులతో పాటు పలువురు ప్రముఖులు హై కోర్టులో వేర్వేరుగా వ్యాఖ్యలు దాఖలు చేశారు. వారి వ్యాఖ్యలపై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు ను రిజర్వ్ చేసి శుక్రవారం వెలువరించింది. హై కోర్టు తీర్పు పట్ల ప్రజాస్వామిక వాదులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లను దృష్టిలో వుంచుకొనే అధికార పార్టీ జీవో నంబరు 1 తీసుకు వచ్చిందని ఆరోపణలు వున్నాయి. అందుకు అనుగుణంగానే పోలీసు యంత్రాంగం సైతం చంద్రబాబు. లోకేష్ ల పర్యటనలలో అర్థంలేని ఆంక్షలతో చెలరేగిపోయింది. చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పర్యటనలో పోలీసు యంత్రాంగం ఈ జీవోను అడ్డుపెట్టుకొని అత్యుత్సాహం ప్రదర్శించింది. చంద్రబాబు పర్యటనకు అడుగడుగునా ఆటంకాలు సృష్టించారు. చంద్రబాబు వెళ్ళే మార్గం లో ఆయనను నిలువరించేందుకు, వాహనం వెళ్ళే వీలులేకుండా భారీ వాహనాలు రోడ్డుగా పెట్టడం. పోలీసులే బైటాయింపు జరపటం వంటి చర్యలకు పాల్పడ్డారు. అయితే చంద్రబాబు పట్టువదలకుండా దాదాపు 8 కిలోమీటర్ల దూరం కాలినడకన సభా స్థలికి చేరుకున్నారు. అయితే అక్కడ సైతం చంద్రబాబు సభ జరుగకుండా చివరి వరకూ విశ్వ ప్రయత్నాలు చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేయడం, జనరేటర్ ను ఆపివేసి తాళాలు వేయటం వంటి చర్యలకు పాల్పడ్డారు. చంద్రబాబు ప్రసంగించే సమయంలో ఆ ప్రచార వాహనం పైకి ఎక్కి మైకు ను తీసుకునే ప్రయత్నం చేశారు. అయితే ప్రజా చైతన్యం వెల్లివిరిసి తిరగబడడం తో చంద్రబాబు సభను నిలుపుదల చేయాలన్న ప్రయత్నాలు ఫలించలేదు. అదే సభలో సహాయ నిరాకరణ పాటించాల్సిందిగా చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో జీవో నంబరు 1 అడ్డుగా పెట్టుకొని పోలీసులు అడుగడుగునా ప్రతిబంధకాలు సృష్టించారు. ప్రచార వాహనాన్ని సీజ్ చేయటం, బహిరంగ సభలకు అనుమతి ఇవ్వకపోవడం. లోకేష్ మాట్లాడిన మైకును స్వాధీన పరచుకోవటం వంటి చర్యలకు పాల్పడ్డారు. చివరకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజాసమూహానికి కనిపించేందుకు లోకేష్ నిలబడిన చిన్న స్టూలు ను సైతం లాగివేయటం పోలీసు చర్యలకు పరాకాష్ట గా నిలిచింది. అయితే జన సునామీని తలపించే విధంగా సాగుతున్న పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర గా మారగలదని లోకేష్ చేసిన హెచ్చరికలతో పోలీసు దూకుడు కొంతమేర తగ్గింది. రాష్ట్ర హై కోర్టు తాజాగా ఈ జీవో ను కొట్టివేయటంతో చంద్రబాబు, లోకేష్ ల పర్యటనలు ఆంక్షల చట్రం లో ఇరుక్కోకుండా స్వేచ్ఛగా జరిగేందుకు మార్గం సుగమమైంది.

# అంబేద్కర్ రాజ్యాంగమే గెలిచింది

(మొదటి పేజి తరువాయి)

పరిపాలనలో దళితులకు ఖరీదైన వాహనాలు కొని స్వయం ఉపాధి కల్పించాం. దళిత సంక్షేమానికి రూ.40వేల కోట్లు ఖర్చు చేశాం. 3వేల ఎకరాలు కొనుగోలు చేసి దళితులకు ఇచ్చాం. దళిత విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడానికి బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇచ్చాం. విదేశీవిద్య పథకాన్ని అమలు చేసి విదేశాల్లో చదివించాం. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ పథకాలన్నింటినీ రద్దు చేశాడు. 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టని పథకాలను కూడా చంద్రబాబు అమలు చేశారని లోకేష్ వివరించారు.

**బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం మళ్లీ తెస్తాం**

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యనందించడానికి బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ పథకం తెచ్చాం. దానిని జగన్ రద్దు చేశాడు. మేం అధికారంలోకి వచ్చాక ఈ పాఠశాలలను తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ వెల్లడించారు. 2014లో రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్ లోనూ రాష్ట్రంలో సంక్షేమాన్నిఅందించిన వ్యక్తి చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో యువతకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదు. 2025 జనవరిలో మేం మెగా డీఎస్సీ ప్రకటిస్తాం. 5ఏళ్లలో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తాం. రాయలసీమ ముద్దు బిడ్డనని చెప్పుకుంటున్న జగన్ ఈ రాయలసీమ కోసం ఏం చేశాడు? ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గతంలో 2.70లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించాం. ఈసారి 5లక్షల మందికి ఉపాధి కల్పిస్తాం. చంద్రబాబు పాలనలో ఏనాడూ విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. జగన్ వచ్చాక ఇప్పటికి 8సార్లు పెంచారు. మీరు కాల్చే ప్రతి యూనిట్ లో జగన్మోహన్ రెడ్డి రూ.1 లంచంగా తీసుకుంటున్నాడు. మేం అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలను సమీక్షిస్తాం. దళితులకు 200యూనిట్లు విద్యుత్ ను ఉచితంగా అందిస్తాం. జగన్మోహన్ రెడ్డి వివిధ కారణాలతో కట్ చేసిన పెన్షన్లను మళ్లీ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. చంద్రబాబు పాలనకు ముందు ఉన్న ఏ పథకాన్ని మేం రద్దు చేయలేదు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక చంద్రబాబు పాలనలో అమలైన పథకాలన్నీ రద్దు చేశాడు. కులం, మతం, ప్రాంతాల ప్రకారం ప్రజలను విడదీస్తోంది. మీ వివరాలు ఇవ్వండి. మీ పిల్లలను చదివించే బాధ్యతను మేం తీసుకుంటాం. మేం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం ముంపు బాధితులను ఆదుకుంటాం. జీఓ98 ను అమలు చేస్తాం. ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. ఇన్సూరెన్సు భారాన్ని తగ్గిస్తాం. అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తాం. జగన్మోహన్



రెడ్డి సీఎం అయ్యాక పోలీసులను ఫోటోగ్రాఫర్లుగా మార్చారు. వాళ్లకు టార్గెట్లు పెట్టి చలానాలు వేస్తున్నారు అని లోకేష్ ఆరోపించారు.

**ఎస్సీ సంక్షేమంపై చర్చకు సిద్ధం**

ఎస్సీ వర్గీకరణ విధానం సుప్రీంకోర్టులో పెండింగ్ ఉంది. కర్ణాటక లో ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేశారు. చంద్రబాబు పాలనలో జి.ఓ 25 తెచ్చి దళిత సంక్షేమ పథకాలను ఉపకులాలకు అమలు చేశారు. 2014-19 మధ్య దళితులకు మేం ఏం చేశామో, జగన్మోహన్ రెడ్డి ఏం చేశాడో చర్చించడానికి మేం సిద్ధం అని లోకేష్ సవాల్ చేశారు. సాంఘిక సంక్షేమమంత్రి బహిరంగచర్చకు రావాలి. అసైన్డ్ ల్యాండ్ చట్టంపై రాష్ట్రంలో ఇంకా సందిగ్ధత నెలకొంది. కర్నాటకలో చట్టాన్ని అధ్యయనం చేసి త్వరలో మంచి నిర్ణయం తీసుకుంటాం. బెస్ట్ అవెయిలబుల్ స్కూల్ స్కీం, ఫీజు రీయింబర్స్ మెంట్, పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్, విదేశీవిద్య పథకాలను చంద్రబాబు అమలు చేశారు. జగన్ వీటిని రద్దు చేశాడు. మేం అధికారంలోకి వచ్చాక దళిత యువతకు స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాం. అధికారంలోకి వచ్చాక కేజీ టు పీజీ కాలేజ్ సిలబస్ లో మార్పులు చేస్తాం. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగాలు వచ్చేలా నైపుణ్యతతో కూడిన విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీ చరిత్రలో వైసీపీ పాలనలోనే దళితుల చేతిలో భూమి తగ్గింది. మేం అధికారంలోకి వచ్చాక భూమి కొనుగోలు పథకాన్ని కొనసాగిస్తాం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే గ్రామాల్లో ఉన్న అంతర్గత రోడ్లను నిర్మిస్తాం. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే మాట కనీసం వలంటీర్లే వినడం లేదు. జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి దళితులను వైసీపీ నాయకులు చంపి డోర్ డెలివరీ చేస్తున్నారు. దళిత హంతకులకు వైసీపీ నాయకులు పాలాభిషేకాలు చేసి సన్మానిస్తుంటే జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడు. డాక్టర్ సుధాకర్ తో మొదలై డాక్టర్ అచ్చెన్న వరకు దళితులపై వైసీపీ మారణకాండ. వేధింపుల పర్వం కొనసాగుతోంది. జగన్మోహన్ రెడ్డి



పాలనలో దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. దళిత రైతుల చేతికి బేడీలు వేసి జైళ్లకు పంపారు. దళితులకు జరిగిన అన్యాయంపై నేను మాట్లాడినందుకే నాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. నాపై 20కేసులు పెట్టారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపి మీ కోసం పనిచేసే చంద్రన్నను ముఖ్యమంత్రిని చేయండి అని కోరారు.

**ఎస్సీలతో ముఖాముఖిలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

శివప్రసాద్: దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించడం లేదు. మీరు వచ్చాక మాకు న్యాయం చేయండి.

తిరుమలయ్య: 2019లో బీఈడీ పూర్తిచేశాను. మెగా డీఎస్సీ ఇస్తానని జగన్ చెప్పాడు, నేటికీ ఇవ్వడం లేదు. మీరు వచ్చాక డీఎస్సీ ఇవ్వండి. ప్రైవేటు పాఠశాలల్లో దళిత విద్యార్థులకు ఉచిత విద్య అందించండి.

ఏసోబు: గత ప్రభుత్వంలో మీటరుకు రూ.250 కడితే విద్యుత్ మీటర్ వచ్చేది. నేడు రూ.2వేలు పైబడి కట్టాల్సివస్తోంది. కరెంటు బిల్లు ఎక్కువగా వస్తోంది. మీరు వచ్చాక కరెంటు బిల్లులు తగ్గించండి.

రమేష్: నా భార్య చనిపోయి 3సంవత్సరాలు అయ్యింది. ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందలేదు. నాకు ఇద్దరు పిల్లలు. మీరు మా కుటుంబాన్ని ఆదుకోవాలి.

రవి కుమార్: జీఓ-98 ప్రకారం గత ప్రభుత్వం శ్రీశైలం ముంపుప్రాంతం ప్రజలకు ఉద్యోగాలు ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఏ ఉద్యోగమూ ఇవ్వలేదు. మీరు వచ్చాక ఆదుకోండి.

నవీన్: నేను ఆటో డ్రైవర్ ను. మాకు డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయి. రోడ్డు ట్యాక్సులు పెరిగాయి. రోడ్డు పక్కన బండి ఎక్కడ ఆపినా పోలీసులు చలానాలు వేస్తున్నారు. మీరు వచ్చాక ఈ బాధుడు లేకుండా చూడండి.

స్వామి: మా ఎస్సీ కాలనీకి గత 20ఏళ్లుగా సరైన రోడ్డు లేదు. పంట ఇంటికి చేరాలంటే బస్తాకు రూ.40ఇవ్వాల్సివస్తోంది. మీరు వచ్చాక మాకు రోడ్డు సౌకర్యం కల్పించండి.

# రైతు పాదయాత్ర .. వైసీపీ ప్రభుత్వానికి అంతిమ యాత్ర

(మొదటి పేజి తరువాయి)

అప్రమత్తంగా ఉండాలి అని హెచ్చరించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా వేలాది మంది రైతులు నేడు పాదయాత్ర చేశారు. ఇరగవరం నుంచి తణుకు వరకు జరిగిన పాదయాత్ర చూసి అయినా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పదవి అనేది ఒక బాధ్యత, సంక్షోభం వచ్చినప్పుడు స్పందిచేవాడే నాయకుడు అన్నారు. ఇంత వరకు ఎప్పుడూ జరగని నష్టం ఈ సారి అకాల వర్షాల కారణంగా జరిగింది. రైతులకు ఇంత నష్టం జరిగితే మొదట రావాల్సిన వ్యక్తి ఎవరు? ముఖ్యమంత్రి కాదా? మొద్దు నిద్రపోయే ప్రభుత్వాన్ని నిద్ర లేపాలనే మూడురోజులపాటు పర్యటించాను. పంట మునిగింది పరిహారం ఇవ్వండి అని అడిగాం. ఇదేమన్నా గొంతెమ్మ కోరికా? ఈ రోజు రైతు సంక్షోభానికి, కన్నీళ్లకు కారణం ఎవరు?ఈ సైకో జగన్ కాదా? అని చంద్రబాబు ప్రశ్నించారు. రైతులు చైతన్యవంతులై జగన్ పాలనపై తిరుగుబాటు చేయాలి. ప్రభుత్వం మెడలు వంచి న్యాయం పొందాలి. మొన్న కరోనా వస్తే, అన్ని కంపెనీలు మూసేశారు. కానీ పనిచేసింది ఒక్క రైతులు మాత్రమే. కరోనా సమయంలో రైతులు పంటలు పండించకపోతే ఈ సిఎం ఏమి తినేవాడు, వైసీపీ మంత్రులు ఏమి తినేవారు? దేశానికి అన్నం పెట్టే రైతుల కంట్లో జగన్ సున్నం కొడుతున్నారు అని విమర్శించారు. రైతుల సమస్యల పట్ల స్పందించలేని వ్యక్తికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. రైతుల కష్టాలపై 72 గంటల డెడ్ లైన్ ఇచ్చాము. ధాన్యం కొనకపోతే కొనుగోలు చేయని ధాన్యాన్ని తాడేపల్లి కొంపకు పంపుతాను అని చెప్పాను. మూడు రోజుల పాటు అకాల వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించాను. రైతుల కష్టాలు తెలుసుకున్నాను. ఏప్రిల్ 1 వ తేదీన ప్రారంభం చాల్సిన ధాన్యం కొనుగోలు ఎందుకు ప్రారంభం కాలేదు అని ధ్వజమెత్తారు. గోనె సంచులు ఇవ్వలేదు. అకాల వర్షాలపై కనీసం రైతులను హెచ్చరించలేదు. వర్షాల సమయంలో పంటలను కాపాడుకోవడానికి రైతులు నిద్రలేని రాత్రులు గడిపారు. నేను మీ జిల్లాల్లో పర్యటనకు రాకపోతే మీకు కనీసం గోనె సంచులు కూడా ఇచ్చేవారు కాదు. రైతులకు సరైన గోనె సంచులు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వానికి పరిపాలించే అర్హత ఉందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. గోనె సంచుల సరఫరాలో కూడా లంచాలు మెక్కి రంధ్రాలు పడ్డ గోనె సంచులిచ్చి రైతలు జేబులకు రంధ్రాలు పెట్టారు అని విమర్శించారు. మనం డెడ్ లైన్ ఇచ్చినట్లు 72 గంటలు దాటినా సమస్య పరిష్కారం కాలేదు. కానీ నాపై మాటలతో దాడి చేస్తున్నారు. చివరికి రైతులను బెదిరించి నేను వెళ్లే మార్గంలో ధాన్యం లేకుండా చేస్తున్నారు. సొంత బాబాయిని చంపిన నేరస్తులకు ఇలాంటి ఆలోచనలే వస్తాయి అని చంద్రబాబు విరుచుకుపడ్డారు. ఎక్కువ అప్పులు ఉండే రైతులు ఉన్న రాష్ట్రం మన రాష్ట్రమే. ఒక్కో రైతుపై సరాసరి 2.74 లక్షల అప్పు ఉందని చెప్పారు. ధాన్యం లో తేమ ఉన్నా, మొలక వచ్చినా కొంటాము అని ప్రకటన ఇచ్చారు. ఆ ధాన్యం కొన్నారా అని నేను అడుగుతున్నా. మనం పంట అమ్మితే మనకు డబ్బులు ఇవ్వాలి. కానీ విచిత్రమైన పరిస్థితి మన దగ్గర నుంచి డబ్బు వసూలు చేస్తున్నారు. లారీకి రూ.10 వేలు వసూలు చేస్తున్నారు. ఆర్బికె ల వల్ల రైతులకు ఏం లాభం వచ్చిందో చెప్పాలి. ఆర్ బికె కేంద్రాలు దగా కేంద్రాలు అయ్యాయి అని ఆరోపించారు. ఈ ప్రశ్నలకు జవాబు వున్నదా? అకాల వర్షాల వల్ల ఎంత నష్టం జరిగింది? ఎంత మంది రైతులు నష్టపోయారు? 4 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఎందుకు అధికారికంగా ప్రకటించడం లేదు? విపత్తులు వచ్చినప్పుడు ప్రత్యేకంగా జీవోలు ఇచ్చి సాయం చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం ఈ అకాల వర్షాలకు ఎందుకు ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చి ఆదుకోలేదు? ఏప్రిల్ 1 వ తేదీన రబీ ధాన్యం సేకరించాలి. కానీ ఎందుకు ధాన్యం సేకరణ చేపట్ట లేదు.? గోతాలు ఎందుకు ఇవ్వలేకపోయారు? ఇది మీ చేతకానితనం కాదా? అని చంద్రబాబు ప్రభుత్వం పై ప్రశ్నల వర్షం కురిపించారు. రైస్ మిల్లర్లను దళారులుగా మార్చారు. వారి నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారు. కేజీ చక్కెర కొంటే కేజీనే ఇస్తారు. కానీ ఇక్కడ ధాన్యం సంచికి 40 కేజీలకు 42 కేజీలు ఎందుకు తీసుకుంటున్నారు? అని ప్రశ్నించారు. తేమ, తరుగు, నూక పేరుతో అదనంగా డబ్బులు గుంజుతున్నారు. దీని వల్ల బస్తాకు రూ. 200 నుంచి రూ. 300 పోతుంది. అంటే ఎకరానికి 10 వేల నుంచి 20 వేల



నష్టం వస్తుంది. ప్రభుత్వం నాపై దాడి చేయడం కాదు. దీనికి సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. చేతనైనే నాతో పోటీపడి రైతులకు సాయం చేయాలి కానీ నాపై విమర్శలు కాదు అని పేర్కొన్నారు. రైతుల పంటలకు బీమా అనేది ఎప్పటి నుంచో ఉంది. కానీ ఈ ప్రభుత్వం బీమా కట్టడం లేదు. ఈ ముఖ్యమంత్రి లేచింది మొదలు చెప్పేది అసత్యాలే. ఈ సిఎం కళ్లార్పకుండా అబద్దాలు చెపుతాడు. ఒక్క బాబాయికేసులోనే ఎన్ని అబద్దాలు చెప్పాడో చూశాం. ఈ సమావేశం ద్వారా అడుగుతున్నా రబీకి ఇన్ స్యూరెన్స్ కట్టారా? ఏ పొలంలో అయినా క్రాప్ కటింగ్ ఎక్సపరిమెంట్ జరిగిందా? అని ప్రశ్నిందారు. నాడు నష్టపరిహారం, ఇన్ స్యూరెన్స్ ఇచ్చి కష్ట సమయంలో రైతులను ఆదుకునే వాళ్లం. ప్రభుత్వం ధాన్యం సేకరణలో రైతుల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని రైతుకు తిరిగి ఇవ్వాలి. రవాణా ఖర్చులు, తరుగు, నూక పేరుతో వసూలు చేసిన మొత్తాలను రైతుకు చెల్లించాలి. జగన్ కు అర్థం కాకపోవచ్చు. కానీ నేర్చుకోవాలనే ఆలోచన లేదు అని చంద్రబాబు పేర్కొన్నారు. ధాన్యంమొత్తం ప్రభుత్వమే కొనాలి. కొన్న ధాన్యానికి వెంటనే మద్దతు ధర రైతుకు చెల్లించాలి అని డిమాండ్ చేశారు. మీ డబ్బులు ఇప్పించడానికి నేను సిద్ధంగా ఉన్నా. రైతులు కూడా నాతో కలిసి పోరాటానికి కదలిరావాలి అని పిలుపునిచ్చారు. రైతాంగంలో ధైర్యం రావాలి. ఈ ప్రభుత్వం బెదిరిస్తుందని భయపడకండి. సమస్యలపై నిరసనలు తెలిపే హక్కు రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ ఇచ్చింది అని చంద్రబాబు చెప్పారు.

## బుద్ధితెచ్చుకోవాలి

ప్రభుత్వం మనం మీటింగ్ లు పెట్టుకోకుండా తెచ్చిన జీవో నెంబర్ 1ను కోర్టు కొట్టేసింది. ఇది ప్రజా స్వామ్య విజయం. అని చంద్రబాబు పేర్కొన్నారు. నేను మీటింగ్ లు పెట్టకూడదా? మరి నాడు జగన్ రెడ్డి మీటింగ్‌లు ఎక్కడ పెట్టాడు? జీవో నెంబర్ 1 తెచ్చి, నేను అనపర్తికి పోతే, నా మీటింగ్ ను అడ్డుకునే ప్రయత్నం చేశారు . నాడు 9 కిలోమీటర్లు నడిచి. నల్ల చట్టాలను ధిక్కరించి మీటింగ్ లు పెట్టాం. జీవో నెంబర్ 1 పై సైకో ముఖ్యమంత్రి బుద్ధి తెచ్చుకోవాలి అని చంద్రబాబు సూచించారు. నేరస్తుడికి అధికారం ఇవ్వోద్దంటే నాడు మీరంతా వినలేదు. ఒక చాన్స్ అంటే కరిగిపోవద్దు అని నాడే చెప్పాను. ఒక్క చాన్స్ అని కరెంట్ తీగను పట్టుకుంటే ఏమవుతుంది. ఇప్పుడు అదే అయ్యిందన్నారు. విభజన తరువాత రెవెన్యూ లోటుతో పాలన ప్రారంభించాను. అయినా ఎక్కడా ఇబ్బంది లేకుండా పాలన చేశాను. నాడు హుద్ హుద్ వస్తే అక్కడే ఉండి సాయం చేశాను. 2014 తరువాత వ్యవసాయంలో 11 శాతం వృద్ధి రేటు సాధించాను. రుణమాఫీ కింద ఒకే సారి రూ.50 వేలు రైతుకు మాఫీ చేశాను. మనం అధికారంలో ఉండి ఉంటే 4.5 విడతల రుణమాఫీ కూడ మీకు అందేవి అని చంద్రబాబు వివరిందారు. జగన్ కు పిచ్చి ముదిరింది. ఫ్రస్టేషన్ పీక్ కు వెళ్లింది. నేను రైతు వ్యతిరేకి అని జగన్ అంటున్నాడు. నేను 5 ఏళ్లు ఏం చేశానో, నువ్వు ఏం చేశావో చర్చకు సిద్ధమా? అని సవాల్ చేశారు. నాడు మైక్రో ఇరిగేషన్ కు 90 శాతం సబ్సిడీ ఇచ్చాం. యంత్రాలు ఇచ్చాం. రైతులకు ట్రాక్టర్లు ఇచ్చాం. రైతుకు అండగా నిలిచినపార్టీ టీడీపీ. రైతును నిండాముంచిన పార్టీ వైసీపీ. మళ్లీ జగన్ గెలిచేది లేదు. జగన్ పని అయిపోయింది అని చంద్రబాబు చెప్పారు. వ్యక్తులు, సంస్థలపై తప్పుడు కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వ విధానం. ఈనాడులో వార్తలు రాస్తే మార్గదర్శిపై దాడి. రాజమండ్రిలో ఆదిరెడ్డి కుటుంబంపై అక్రమ కేసులు పెట్టారు.

తప్పుల్ని ప్రశ్నించిన వారిపై దాడి చేయడం తప్ప ఆ తప్పుల్ని సరిదిద్దుకోవాలన్న ఆలోచన చేయడం లేదు.పోలవరం పూర్తి చేసి ఉంటే రెండు జిల్లాల్లో మూడు పంటలకు నీళ్లు ఇవ్వొచ్చు. నాడు 72 శాతం పోలవరం పూర్తి చేశాం అని



వివరించారు. టీడీపీ ఉండి ఉంటే రాష్ట్రంలో నదుల అనుసంధానం జరిగేది. రాష్ట్రం సుభిక్షం అయ్యేది. ప్రజా వేదిక కూల్చివేతతో విధ్వంసంతో పాలన మొదలు పెట్టాడు ఈ ముఖ్యమంత్రి, పోలవరాన్నినాశనం చేశాడు. ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందో ఎవరికీ తెలీదు. ఈ రాష్ట్రానికి ఏంటీ దరిద్రం అనేది అంతా ఆలోచించాలి అని చంద్రబాబు కోరారు.

## సంక్షేమ కార్యక్రమాలు రెట్టింపు చేస్తాం

బటన్ నొక్కడం కాదు. జగన్ చేసేది. బొక్కటం. జగన్ అతని ఎమ్మెల్యేలు కలిసి దోచుకుంది రూ. 5 లక్షల కోట్లు. అన్న క్యాంటీన్, చంద్రన్న బీమా లాంటి పథకాలు తీసివేసి. నేను వస్తే పథకాలు తీసేస్తా అని ప్రచారం చేస్తున్నాడు జగన్. జగన్ రూ 10 లక్షల కోట్లు అప్పులు చేసి, ఇప్పుడు ఎన్నికలకు వెళ్లాలి అని చూస్తున్నాడు. సంక్షేమం మొదలు పెట్టిందే ఎన్టీఆర్. మనం వచ్చిన తరువాత అభివృద్ధి చేస్తాం. రెట్టింపు సంక్షేమకార్యక్రమాలు చేస్తాం అని చంద్రబాబు వెల్లడించారు. అమరావతి, పోలవరం పూర్తి చేస్తాం. పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం. పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్ షిప్ వల్ల సమాజంలో కొంత మార్పు వచ్చింది. పిపిపిపి అనే విధానం ద్వారా పేదల జీవితాలను మార్చుతా. పబ్లిక్, ప్రైవేట్, ప్రభుత్వ పార్టనర్ షిప్ తో మార్పు చేసి చూపిస్తా అని చెప్పారు. మనది విశ్వసనీయత, జగన్ ది ఫేక్ న్యూస్ అవినీతికి చిరునామా 43 వేల కోట్ల అవినీతి అని సిబిఐ తేల్చింది. జగన్ అవినీతి చేసిన 43 వేల కోట్లు గ్రామాల్లో బూత్ లలో పంచితే బూత్ కు ఒక కోటీశ్వరుడు అవుతారు. జగన్ ఇప్పుడు 2 లక్షల అక్రమార్జన చేశాడు. ఆ డబ్బు పంచితే రెండు లక్షల మంది కోటీశ్వరులు అవుతారు అని పేర్కొన్నారు. దేశంలో రిచ్చెస్ట్ సీఎం జగన్ రెడ్డి. అతను ప్యాలెస్ లు, లక్షల కోట్లు పెట్టుకుని క్లాస్ వార్ అంటున్నాడు. వచ్చేది క్లాష్ వార్ కాదు. అవినీతిపై వార్. జగన్, అతని ప్రభుత్వ దోపిడీ పై వార్ జరుగుతుంది అని చెప్పారు. ఇసుక దొరకకపోవడం వల్ల 40 లక్షల కుటుంబాల వారు రోడ్డున పడ్డారు.మద్యపాననిషేదం అని చెప్పి, మద్యంపై వచ్చే ఆదాయం తాకట్టు పెట్టి 25 ఏళ్లకు అప్పులు తెచ్చాడు. అదీ జగన్ విశ్వసనీయత అని విమర్శించారు. మనం ఉన్నసమయంలో కరెంట్ చార్జీలు పెరగలేదు...ఇప్పుడు కరెంట్ చార్జీలు ఎందుకు పెరుగుతున్నాయి. జగన్ పేదవాళ్ల కోసం పనిచేసే వ్యక్తి కాదు. జగన్ డబ్బుల పిచ్చోడు. దేశంలో అందరూ పేదవారిగా ఉండాలి. కానీ జగన్ ఒక్కడే ధనికుడిగా ఉండాలి. అందుకే చెపుతున్నా. ఐదుకోట్లమందికి ఈ సైకో జగన్ కుమధ్య జరిగే యుద్ధం జరగబోతుంది అని చంద్రబాబు వెల్లడించారు.

## మంత్రి పదవినుంచి తొలగించాలి

ఇక్కడ ఒక మంత్రి ఉన్నాడు. అతను ఎర్రిపప్ప. అంటే అర్థం బుజ్జినాన్న. ఇతను వెర్రిపప్పా, బుజ్జినాన్నా? మా అచ్చెన్న చెప్పినట్లు మొదటి ఎర్రిపప్ప తాడేపల్లిలో ఉన్నాడు. రెండో వెర్రిపప్ప ఇక్కడ ఉన్నాడు. రైతులపై ప్రేమ ఉంటే వెంటనే జగన్ మంత్రి కారుమూరిని మంత్రిపదవి నుంచి తొలగించాలి అని చంద్రబాబు డిమాండ్ చేశారు. మంత్రిగా ఉండి సొంత నియోజకవర్గంలో ధాన్యం కొనలేని మంత్రి మనపై విమర్శలుచేస్తున్నాడు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా. ఈ మంత్రులు నన్ను బెదిరిస్తారా? ఈ మంత్రి అనుకుంటే నేను తణుకు దాటనా? తీవ్ర వాదులతో పోరాడిన పార్టీ టీడీపీ. ఆకు రౌడీలకు భయపడతానా? అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజం చేస్తున్న వైసీపీ నేతల తప్పులు అన్నీ లెక్క పెడుతున్నా. అన్నిటికీ బదులిస్తా అని హెచ్చరించారు. ఈ రోజు సభ నుంచి చెపుతున్నా. కౌలు రైతును ఆదుకునే బాధ్యత నేను తీసుకుంటా అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

# జీవో నెం.1 రద్దు జగన్ మూర్ఖత్వానికి చెంపపెట్టు

- ప్రజా హక్కుల రక్షణకు ఎన్ని జీవోలిచ్చినా.. రాజ్యాంగం ప్రజల్ని రక్షిస్తుంది
- యనమల రామకృష్ణుడు

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా అడుగు లు వేస్తే న్యాయస్థానాలు, రాజ్యాంగం చూస్తూ ఊరుకోవనే విషయం నేటి హైకోర్టు తీర్పుతో జగన్ రెడ్డి తెలుసు కోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల్ని హరించేలా జగన్ రెడ్డి తెచ్చిన నల్ల జీవో నెం.1ని హైకోర్టు కొట్టివేయడం ప్రజాస్వా మ్య విజయం. ప్రజలు, ప్రతిపక్షాలు, ప్రతిపక్ష నాయకులు రోడ్డెక్కకూడదు, ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించకూడదనే నిరంకుశ పోకడతో జీవో తెచ్చి.. నేడు కోర్టు మొట్టికాయతో భంగపడ్డారు. ఇప్పటికే జగన్ రెడ్డి తెచ్చిన జీవోలు, తీసుకున్న నిర్ణయాలను కోర్టులు ఎప్పటికప్పుడు కొట్టేస్తున్నా, ఇంకా నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. ఈ రోజు



హైకోర్టు వెలువరించిన రెండు తీర్పులు కూడా జగన్ రెడ్డి క్రూరత్వాన్ని చాటిచెబుతున్నాయి. జగన్ రెడ్డికి సిగ్గు, శరం ఏమైనా ఉంటే ఇప్పటికైనా ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాలి. రాజ్యాంగ హక్కుల్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని అణగదొక్కుతూ అనేలా వ్యవహరిస్తే ప్రజలు తొక్కిపట్టి నారతీస్తారు.

## వైసిపి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిపై విచారణ

- టిడిపి నేత వర్ల రామయ్య ఫిర్యాదు పై నేషనల్ ట్రైబల్ కమీషన్ ఆదేశాలు

జగన్ మోహన్ రెడ్డి పాలనలో కులవివక్ష కోరలు విప్పి బుసలు కొడుతోంది. ఇటీవల ఆత్మకూరు వైకాపా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పత్రికా సమావేశంలో అందరూ కూర్చుని ఆత్మకూరు మునిసిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ అనే గిరిజన మహిళను నిలబెట్టి అవమానించారు. ఆత్మకూరుకు ప్రథమ మహిళ వెంకట రమణమ్మ యానాది కులానికి చెందిన మహిళ అయినందుకే ఎమ్మెల్యే ఆమెకు కుర్చీ వేయలేదు. తనకు కుర్చీ వేయాలని రెండుసార్లు అడిగినప్పటికీ ఆమెకు కుర్చీ ఏర్పాటు చేయలేదు. దీని తో ఆమె ఎంతో మనోవేదనకు గురై కన్నీళ్లు పెట్టుకుంది. దీనిపై తెదేపా నేత వర్ల రామయ్య ఏప్రిల్ 28 న నేషనల్ ట్రైబల్ కమీషన్‌లో ఫిర్యా దు చేశారు. గిరిజన మహిళను నిలబెట్టి అవమానిం చడం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మార్గదర్శకాలను ఉల్లంఘించ డమే. గిరిజన మహిళను అవమానించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సెక్షన్ -3 ప్రకారం శిక్షార్హం అని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదును విచారణకు స్వీకరిస్తున్నామని వర్ల రామయ్యకు కమీషన్ సమాచారం ఇచ్చింది. శాసనసభ సభ్యుడిగా ఉన్న మేకపాటి విక్రమ్ రెడ్డి చట్టాలను ఉల్లం ఘించడం దారుణం. గిరిజన మహిళకు న్యాయం చేసే విధంగా ట్రైబల్ కమీషన్ ఫిర్యాదుపై విచారణకు ఆదేశించడం స్వాగతిస్తు న్నాం. ఇప్పటికైన వైసీపీ ప్రభు త్వం, వైసీపీ ప్రజాప్రతినిధులు తమ ధోరణి మార్చుకుని చట్టబద్ధంగా వ్యవహ రించాలి. కులాలకు అతీతంగా ఎవరికి ఇవ్వవలసిన గౌరవం వారికివ్వాలన్నారు.

# చుక్కల భూముల పరిష్కారం వెనుక భారీ కుంభకోణం

మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

జగన్ రెడ్డి చెప్పే ప్రతి స్కీం వెనుక ఒక స్కాం దాగి ఉంటుందన్నది జగమెరిగిన సత్యం. చుక్కల భూమి సమస్య పరిష్కా రం పేరిట ఇప్పుడు చేస్తున్న ఆర్భాట ప్రచారం వెనుక కూడా భారీ కుంభకోణం దాగి వుందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రకటనలో ఆరోపిం చారు. దాని విలువ లక్ష కోట్లా లేక అంతకు రెట్టింపా అన్నది లోతైన విచారణ జరిపితే తప్ప బయట పడదు. నిషేధిత భూముల పరిష్కారం కోసం రాష్ట్ర హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్ట్ ఆదేశం ప్రకారం ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక కమిటీ నియమించాలి. ప్రతి కమిటీలో ఒక రిటైర్డ్ జిల్లా జడ్జి తప్పనిసరిగా ఉండాలి. జిల్లా జడ్జి పర్యవేక్షణలోనే నిషేధిత భూములకు విముక్తి కల్పించాలి. అందు కోసం ప్రజల నుంచి దరఖాస్తులు ఆహ్వానించాలి. ఈ ఆదేశాలకు అనుగుణంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2016 లో జి.ఓ నెంబర్ 300 , మళ్ళీ 2018 లో జీ.ఓ నెంబర్ 575 జారీ చేసింది. వాటి ప్రకారం అధికారులు ఒక పద్ధతి ప్రకారం నిషేధిత భూముల సమస్య పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వ కాలం నుంచి ప్రయత్నం చేస్తున్నారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నాలుగేళ్ల పాటు ఆ ఆ సమస్యను పక్కన పెట్టేశారు.ఎన్నికల సంవత్సరంలో ఇప్పుడు వున్నట్లుండి చుక్కల భూములు, నిషేధిత భూముల విముక్తి పేరిట హడావుడి చేస్తున్నారు. ఇది చిత్తశుద్ధితో , ప్రజల సమస్య పరిష్కారానికి చేస్తున్న ప్రయత్నం కాదు. చుక్కల భూమి విముక్తి పేరుతో దేవా దాయ శాఖతో సహా వివిధ ప్రభుత్వ భూములను అక్రమంగా స్వంతం చేసుకోవడానికి జరుపుతున్న భారీ కుట్ర. వాన్ పిక్ కోసం సేకరించి, వివాదంలో వున్న భూములను సైతం ఆరగించేందుకు చుక్కల భూమి విముక్తి ప్రచారం చేస్తున్నారు. హైకోర్ట్ ఆదేశాల ప్రకారం తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ప్రజలు దరకాస్తు చేసుకున్నప్పుడు మాత్రమే కమిటీ పరిశీలన చేయాలి. కానీ ఎవరూ కోరకుండానే, ఎవరి నుంచి దరఖాస్తులు రాకున్నప్పటికీ, సుమోటోగా అధికారులతో వెరిఫికేషన్ చేయించి, వేలాది ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తప్పిస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కొట్టేయడానికి కుట్ర చేస్తున్నారు. జగన్ చెప్తున్నది - 2 లక్షల ఎకరాల భూములకు విముక్తి కల్పించామని. కానీ అందులో ప్రజలకు సంబంధించి వివాదంలో వున్న భూములు కేవలం 35 వేల ఎకరాలు మాత్రమే. మిగతా లక్షా 75వేల ఎకరాల భూమిని జగన్ అనుచరులు, వైకాపా నాయకులు తేరగా స్వంతం చేసుకొంటున్నారు. వాటి విలువ లక్షల కోట్ల రూపాయలుగా ఉంటుంది. జగన్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి కొన్ని ముఠాలు నిషేధిత జాబితాను భూస్వాహా కు మార్గంగా వాడుకొంటున్నాయి. తమ మాట వినని, తాము అడిగిన చవక ధరకు భూములు అమ్మని వారిని, నిషేధిత జాబితాలో చేర్చేశామని బెదిరించిన సంఘటనలు కోకొల్లలు. రాష్ట్రంలో చుక్కల భూములు, నిషేధిత జాబితాలో వున్న భూములు 24 లక్షల ఎకరాల వరకు



ఉన్నాయని అధికారుల అంచనా. అంత భారీ సంఖ్యలో సమస్య వున్నప్పుడు రెండు లక్షల ఎకరాలను మాత్రం జాబితా నుంచి తొలగించి, చుక్కల భూముల సమస్య పరి ష్కారం చేసేశామని ప్రచారం చేసుకోవ డం ఏమిటి? ప్రభుత్వానికి నిజంగా చిట్టా శుద్ధి ఉంటే, మొత్తం నిషేధిత జాబితా భూముల మీద హైకోర్ట్ ఆదేశాలను పాటించి, జిల్లా జడ్జి నేతృత్వంలో పరిశీలన జరిపించాలి. చుక్కల భూములు, భూరక్ష, శాశ్వత భూమి హక్కు వంటి మోసపూరిత పథకాలతో ప్రజల భూములను దురాక్రమించే ప్రయత్నం మానుకోవాలన్నారు.

# నియంత పాలనకు త్వరలో చరమగీతం పాడాలి : ప్రత్తిపాటి పుల్లారావు



అకాల వర్షాలకు దెబ్బతిని రైతున్నలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూస్తుంటే కన్నీళ్లు ఆగడం లేదని, ఇలాంటి సమయంలో సాయం చేయాల్సిన ప్రభుత్వం రాజకీయ కుట్రలకు పాల్పడటం దారుణమని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం అడ్డుకోవాలని చూడటం దుర్మార్గమన్నారు. తణుకు నియోజకవర్గంలో రైతు పోరుబాటలో భాగంగా రైతులు తమ సమస్యలు చెప్పుకునేందకు ముందుకు వస్తుంటే పోలీసులే అడ్డుకోవడం దుర్మా ర్గమన్నారు. నియంత పాలనకు త్వరలోనే చెరమగీతం పాడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని, ప్రజలు మెచ్చే పరిపాలన కొద్ది రోజుల్లో రాబోతుందని ప్రత్తిపాటి అన్నారు.

# చంద్రన్న పెళ్లికానుక



పేదింటి ఆడపిల్లల వివాహాన్ని మా భాద్యతగా భావిస్తూ ఉయ్యూరు శ్రీనివాస్ ఆధ్వరంలో చంద్రన్న పెళ్లి కానుకను ఇవ్వడం జరిగింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ముప్పాళ్ల సాత్విక, కేశవరపు చంద్రయ్య వివాహం సందర్భంగా 39వ వార్డు తెలుగుదేశం ప్రెసిడెంట్ సింగంశెట్టి వీరయ్య ,జరుబుల బాలు మహీంద్ర ,రమేష్ మున్న , కాకర్ల శ్రీనివాస్ వారి నివాసానికి వెళ్లి వారిని ఆశీర్వదించి చంద్రన్న పెళ్లికానుక రూ.25,000లు అందచేశారు. ఈ సందర్భంగా 39వ వార్డు తెలుగుదేశం ప్రెసిడెంట్ మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజక వర్గ పేదింటి ఆడపిల్లలు చంద్రన్న పెళ్లి కానుక కొరకు www.cbnpk.inలో దరఖాస్తు చేసుకొంటే అర్హులైన వారికి రూ. 25,000లు డైరెక్టుగా పెళ్లికూతురు బ్యాంకు ఖాతా లోకి జమచేయ బడతాయని ఆయన తెలిపారు. పెళ్లి కూతరు ముప్పాళ్ల సాత్విక మాట్లాడుతూ చంద్రన్న పెళ్లికానుక ద్వారా సహాయమందించిన ఉయ్యూరు శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- వైసీపీ పాలనలో దయనీయంగా రైతు పరిస్థితి
- గుంటూరు కలెక్టరేట్ వద్ద టీడీపీ ఆందోళన



అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోనని వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట జిల్లా టీడీపీ నేతలు నిరసన దీక్ష నిర్వహించారు. అనంతరం రైతు సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... అకాల వర్షాల కారణంగా జిల్లాలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వైకాపా పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. పంట నష్టంపై ఇప్పటివరకు ముఖ్యమంత్రి కానీ, అధికారులు కానీ స్పందించకపోవడం దుర్మార్గమన్నారు.

**పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జి.వి ఆంజనేయులు మాట్లాడుతూ...**

అకాల వర్షాలతో రాష్ట్ర రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, అయినా ప్రభుత్వ యాత్రంగం ఇంత వరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ముఖ్యమంత్రి అదుకుంటాడని రైతులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తుంటే వారికి నిరాశే ఎదురైందని, గత సంవత్సరం మిర్చి రైతులు నష్టపోతే ఒక్క రూపాయి కూడా ఆదుకోలేదన్నారు. ఈ సంవత్సరం మిర్చి, మొక్కజొన్న, పసుపు రైతులు పెద్ద ఎత్తున నష్టపోతే ప్రభుత్వం ఆదుకోకపోవడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు రైతుల్ని పరామర్శిస్తుంటే.. ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందని ధ్వజమెత్తారు.

**మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య మాట్లాడుతూ...**

అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అయినా ఇంత వరకు ముఖ్యమంత్రి కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అన్ని ప్రాంతాలు తిరుగుతూ రైతుల గోడు వింటూ రైతులకు అండగా ఉండి వారిని ఆదుకోవాలని పోరాటం చేస్తున్నా అధికారపక్షానికి కనీసం చీమకుట్టినట్లైనా లేకపోవడం బాధాకరమన్నారు.

**మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...**

రైతుల పంటలు దెబ్బతిని కన్నీరు పెడుతుంటే... నష్ట పరిహారం చెల్లించమని రైతులు కోరుతున్నా జగన్ మాత్రం తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాకపోవడం దారుణమన్నారు. రైతుల ఆర్తనాదాలు పట్టించుకోని జగన్... ప్రతిపక్ష నాయకుడి పర్యటనను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. చంద్రబాబు గోదావరి జిల్లాలలో పర్యటనలు చేస్తుంటే రైతులను ఆయన వద్దకు రాకుండా బలవంతంగా బెదిరించి నిర్బంధించడం వైసిపి నీచమైన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. పోలీసులు సైతం అధికారపక్షానికి కొమ్ము కాస్తున్నారని... వైసీపీ నాయకులకు ఊడిగం చేస్తున్న వారు రాబోయే రోజుల్లో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ...**

రైతులు నానా అగచాట్లుపడి పంట పండిస్తే.. అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయామని ఆదుకోవాలని కోరినా ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. దెబ్బతిన్న పంటవైపు అధికారులు గానీ, మంత్రులు గానీ కనీసం కన్నెత్తి చూడలేదన్నారు. ఇలా అయితే తాము బ్రతకలేని పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. పంట నష్టం విషయంలో ప్రభుత్వం తప్పించుకోవడానికి కుంటిసాకులు చెబుతుందని దెబ్బతిన్న పంటకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆనందబాబు డిమాండ్ చేశారు.

**మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...**

అకాలవర్షాలతో రైతులు అతలాకుతలమయ్యారని, ఈ సమయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాల్లోని రైతుల్ని ఆదుకోవాలని, దెబ్బతిన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టం మీద ఇప్పటివరకు జగన్ రెడ్డి నోరు మెదపకపోవడం దారుణమని, దీనిని బట్టి రైతాంగం పట్ల జగన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమౌతుందన్నారు.

**మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ...**

వాణిజ్య పంటల్లో గానీ, వ్యవసాయంలో గానీ ముందుండే గుంటూరు జిల్లా నేటి పాలకుల తీరుతో వెనబడిపోయిందని, అసలే నష్టాల సాగుతో రైతన్న ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అకాల వర్షాల కారణంగా రైతులు పూర్తిగా దెబ్బతిన్నారని అన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే కనీసం స్పందించే సమయం ముఖ్యమంత్రికి లేకపోవడం దారుణమన్నారు. జగన్‌రెడ్డి ఎన్నికల ముందు 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులను ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన జగన్ ... నేడు రైతుల కంట కన్నీరు తెప్పిస్తున్నాడని మండిపడ్డారు.

**తూర్పు ఇన్‌ఛార్జ్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ...**

జగన్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పరదాలు వెనుక దాక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, నీట మునిగిన పంటలకు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. రైతులకు భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

**నరసరావుపేట ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ...**

అకాల వర్షాల వలన పంట నష్టపోయి రైతులు ఇబ్బందుల్లో కూరుకుపోయారని, దున్నపోతు మీద వర్షం పడ్డ రీతిలో ప్రభుత్వం ఉండటం దారుణమన్నారు. రైతులకు అండగా వుంది ఆదుకోవాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసి... రైతులను మరింత నష్టాల ఊబిలో నెడుతుందన్నారు. దెబ్బతిన్న చివరి గింజను సైతం ప్రభుత్వం మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మన్నవ మోహన కృష్ణ, మానుకొండ శివప్రసాద్, కూచిపూడి విజయ, కనపర్తి శ్రీనివాసరావు, దామినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, నూతలపాటి రామారావు, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, యం. ధారు నాయక్, బొర్రు రామారావు, నాయుడు ఓంకార్, గింజుపల్లి వెంకటేశ్వరరావు, చందోలు శోభారాణి, నక్కల అగస్టీన్, ఈరంటి వరప్రసాద్, పోతురాజు సమతా, వేములకొండ శ్రీనివాస్, రావిపాటి సైరికృష్ణ, కొమ్మినేని కోటేశ్వరరావు, బొబ్బిలి రామారావు, దామచర్ల శ్రీనివాసరావు, ఘంటసాల సోమశేఖర్, గుడిమెట్ల దయారత్నం, బొల్లెద్దుల సుశీలరావు, వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు

## తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ



ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చీకటి జీవో నెంబరు - 1ను హైకోర్ట్ కొట్టి వేయటం ప్రజాస్వామ్య విజయమని, పౌర హక్కులు కాలరాయాలని చుసిన వైసీపీ ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక చెంప పెట్టులాంటిదని... ఇకనైనా ఇలాంటి దుశ్చర్యలు ఆపకపోతే వైసీపీ కాలగర్భంలో కలిసి పోవటం ఖాయమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ హెచ్చరించారు. శుక్రవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న నియంతృత్వ పరిపాలనకు హైకోర్టు బ్రేక్ వేసిందని, ప్రతిపక్షాలు ప్రజాసంఘాలపై చీకటి జీవోలతో భావప్రకటన స్వేచ్ఛ హరించేలా వ్యవహరించిన ప్రభుత్వానికి హైకోర్టు గట్టి షాక్ ఇచ్చిందన్నారు. పౌరుల భావప్రకటన స్వేచ్ఛతో పాటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుని, ఆ హక్కులను కాలరాయాలనుకునే నియంతలలు ఇలాంటి ఎన్ని చీకటి జీవోలు తెచ్చిన అవి చిత్తుకాగితాలతో సమానమన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని అడ్డుకోవడం, నారా లోకేష్ యువగళం పాదయాత్రతో పాటు జనసేన వారాహి బస్ యాత్రలను అడ్డుకోవడం కోసమే జగన్మోహన్ రెడ్డి జీవో -1ని తీసుకొచ్చారని అన్నారు. నిరంతరం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పాటు పడుతున్న వారిపై ప్రభుత్వం నియంతలా అణిచివేయాలని చూస్తే ఊరుకునేది లేదని సాయి కృష్ణ హెచ్చరించారు. జీవో నెంబర్ -1కి వ్యతిరేకంగా పోరాడిన టీడీపీ ప్రతిపక్ష పార్టీలకు సాయి కృష్ణ అభినందనలు తెలిపారు.

# దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోనున్న జగన్

- ఈ నెల 21న విజయవాడలో దళిత నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

గత నాలుగు సంవత్సరాలుగా జగన్మోహన్‌రెడ్డి పాలనలో దళితులు, అట్టడుగు వర్గాల వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దళిత ద్రోహిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోవడం ఖాయమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, దళిత విభాగం స్టీరింగ్ కమిటీ సభ్యులు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల మే 21వ తేదిన విజయవాడలో నిర్వహించబోయే "దళిత ద్రోహి జగన్ రెడ్డి – దళిత బాంధవుడు చంద్రన్న" అనే అంశంపై శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో చేపట్టిన సన్నహాక సమావేశంలో వర్ల రామయ్య పాల్గొన్నారు. వైసీపీ పాలనలో దళితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై అన్నీ రాజకీయ పార్టీలతో (వైసీపీ మినహా) సహా దళిత కుల సంఘాలతో కూలంకుషంగా చర్చించే ముఖ్య ఉద్దేశంతోనే విజయవాడలోని హోటల్ ఐలాపురం కాన్ఫెరెన్స్ హాల్‌లో ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇద్దరు ముఖ్యనేతలు, దళిత కుల సంఘాలకు చెందిన ఇద్దరు ముఖ్యనేతలు విధిగా పాల్గొని అమూల్యమైన సలహాలు, అభిప్రాయాలు తెలియజేయాలని వర్ల రామయ్య ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు, రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ఇనగంటి జగదీష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి జయరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొమ్మాలపాటి ప్రభాకర్, రాష్ట్ర హెచ్‌ఆర్‌డి సభ్యులు ఎస్‌పి సాహెబ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అరాచక పాలనకు చరమగీతం : డాక్టర్ ఎన్ బి సుధాకర్‌రెడ్డి



రాష్ట్రంలో జగన్ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, పుంగనూరు పరిశీలకుడు డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం చౌడేపల్లి మండలం పాలెం పల్లిలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ పులివెందులలో, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి పుంగనూరులో ఓటమి తప్పదన్నారు. రాష్ట్రం అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలకు నిలయంగా మారిందన్నారు.ఎర్ర చందనం, ఇసుక, గ్రానైట్ అక్రమ రవాణాకు అడ్డాగా మారిందన్నారు. బాబాయి మరణానికి కారకులు ఎవరో ప్రజలందరికీ తెలుసన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఓటమి కొత్తేమీ కాదన్నారు. సమితి అధ్యక్షునిగా ఒకసారి, ఎమ్మెల్యేగా పోటీచేసి రెండు సార్లు ఓడిపోయారని తెలిపారు. ఈ సారి పుంగనూరులో ఆయనను ఓడించి రికార్డ్ సృష్టిస్తామని సవాలు విసిరారు. ఇంచార్జి చల్లా రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పుంగనూరు నియోజక వర్గంలో ప్రజలు టిడిపికి బ్రహ్మా రథం పడుతున్నారని చెప్పారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వంత ప్రయోజనాల కోసం ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. సమావేశంలో మండల కమిటీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, రామనాథ నాయుడు, సుబ్రమణ్యాం నాయుడు, రెడ్డి ప్రసాద్ రెడ్డి, ఉయ్యాల రమణ, నాయకులు పి వి రెడ్డి, మాధవ రెడ్డి అతూరి బాలాజీ, పతి రాజు, ఆవల రామచంద్ర, రాష్ట్ర సంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి మునిచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

# జగన్ హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి : బుచ్చి రాంప్రసాద్



జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు. విజయవాడలో నిర్వహిస్తున్న యాగ మండపంలోకి సీఎం కుటుంబ సమేతంగా వెల్లకుండా సనాతన ధర్మానికి విరుద్ధంగా వ్యవహరించారని టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ ఒక ప్రకటనలో విమర్శిం చారు. పవిత్ర యాగం జరిగే ప్రదేశంలో ముఖ్యమంత్రి చెప్పులు వేసుకుని తిరగటం ఏంటన్నారు. ఇది హిందువుల మనోభావాలు దెబ్బతీయటం కాదా అని ప్రశ్నిం చారు. ఇష్టంలేనపుడు యాగం చేయటం ఎందుకు హిందువులను అవమానిం చటం ఎందుకు? గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా వైసీపీ నాలుగేళ్ల పాలన లో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయి. కానీ నిందితులపై చర్యలు శూన్య ం. పవిత్ర స్థలమైన తిరుపతి కొండపై గంజాయి అమ్ముతున్నారంటే ఈ ప్రభుత్వా న్ని ఏమనాలన్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి వారికి కుంటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు ఎన్నిసార్లు సమర్పించారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో హిందువుల సత్తా ఏంటో జగన్ రెడ్డిచూపిస్తామన్నారు.




ఎన్నారై టిడిపి యూకే విభాగం ఆధ్వర్యంలో లండన్ లో ఈనెల 28వ తేదీన మినీ మహానాడు జరుగుతుంది.



రాజమండ్రి, వేమగిరిలో ఈనెల 27,28 తేదిలలో జరుగు పసుపు పండుగ మహానాడు ఏర్పాట్లు కోసం ఎమ్మెల్యేలు మరియు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చంనాయుడు భూమిపూజ చెయ్యడం జరిగింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి భీమినేని వందనదేవి.



చైతన్యరథం



ఏ1 తెచ్చిన జీవో1ని హైకోర్టు కొట్టేసింది. ఫ్యాక్షన్ పాలనపై ప్రజాస్వామ్యం గెలిచింది. రాజారెడ్డి రాజ్యాంగం ఇక చెల్లదంటూ అంబేద్కర్ రాజ్యాంగం నిరూపించింది.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

https://www.telugudesam.org/

## లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయండి



దళితులంతా ఏకమై లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలని నంద్యాల టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దికేర కైలాస్ గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీలకు చెందాల్సిన 28, 147 కోట్ల రూపాయలను దారి మళ్లించిన దళిత ద్రోహి జగన్ రెడ్డి అని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దికేర కైలాస్ మండిపడ్డారు. ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాక అదేమి అని ప్రశ్నించిన దళితులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దళితులకు తీరని అన్యాయం చేసిన జగన్‌కు రాబోయే ఎన్నికల్లో దళితులంతా ఏకమై తగిన బుద్ధి చెప్పాలని మద్దికేర కైలాస్ అన్నారు.

# టిడిపి నేతలపై అక్రమ కేసులు బనాయింపు





కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ నేతలపై వైసీపీ కమలాపురం ఎమ్మెల్యే అక్రమ కేసులు బనాయిస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం కడప నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో హరి ప్రసాద్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కమలాపురం ఎమ్మెల్యే ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారు. ఎస్పీపై ఎమ్మెల్యే ఒత్తిడి తెచ్చి అక్రమ కేసులు పెట్టించారన్నారు. గత కొంత కాలం ముందు కూడా హ్యూమన్ రైట్స్ చెందిన మహిళతో కమలాపురంకు చెందిన నరేంద్రపై తప్పుడు కేసు బనాయించారు. కోర్టులో ఆమె సంబంధం లేదని చెప్పింది అని తెలిపారు. ఇటీవల కమలాపురంలో జరిగిన హత్యలో కావాలనే ఇద్దరు బలిజ సామాజిక వర్గానికి చెందిన వారిని అరెస్టు చేశారు అని అన్నారు. ఎస్పీ అధికార పార్టీకి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. జిల్లా ఎస్పీని కేసు గురుంచి పలుమార్లు పుత్తా నరసింహా రెడ్డితో పాటు కలిసాము అని అన్నారు. సీఎం జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి ఒత్తిడి వల్లే టీడీపీ వాళ్ళపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. 20 ఏళ్ల కిందట జరిగిన సంఘటనలో నాపై అక్రమ కేసు బనాయించారు. టీడీపీ, జనసేన కలయిక వల్లే వైసిపి నేతల్లో వణుకు పుట్టింది అని అన్నారు. కమలాపురంలో 60 ఏళ్ల వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేయించారు అని అన్నారు. రానున్న కాలంలో తప్పుడు కేసులపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ ను బలిజ సంఘం నేతలు కలుస్తామన్నారు. కమలాపురంలో రవీంద్రనాథ్ రెడ్డి నీచ బుద్ధికి రానున్న కాలంలో ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. కడపలో అక్రమ కేసులపై టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక విచారణ చేపడతామన్నారు.

## వైసీపీకి భారీ షాక్ : టీడీపీలో చేరిక



బొబ్బిలి నియోజకవర్గం తెర్లాం మండలంలో కొరటాం గ్రామానికి చెందిన పది కుటుంబాలు బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రంగారావు (బేబి నాయన) సమక్షంలో చేరారు. వీరికి బేబి నాయన సాదరంగా ఆహ్వానించి కండువాలు వేసి ఆహ్వానించారు. పది కుటుంబాల్లో గుల్లిపల్లె సత్యం , లోచర్ల సింహాచలం, రాంబాబు, బంకురు నారాయణరావు, బంకురు సత్యం, ఇలా పది కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నర్సిపల్లి వెంకట నాయుడు, మాజీ ఎంపీపీ నర్సిపల్లి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యవగళంకు సంఘీభావంగా మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర

ఈనెల 15-05-2023 సోమవారం జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పార్టీ అదేశాల మేరకు సాయంత్రం. 4.00 గంటలకు మద్దిపాడు సెంటర్ నుండి వెల్లంపల్లి, కొలచనకోట గ్రామాల మీదగా మల్లవరం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు పాదయాత్ర కార్యక్రమము జరుగుతుందన్నారు. కావున ఈ పాదయాత్రలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ అనుబంధ సంఘాల టీడీపీ నాయకులు, మహిళా నాయకులు, అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము అని శ్రీ బి. ఎన్ విజయ్ కుమార్ సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ అన్నారు.

## జిల్లా నూతన డీఎస్పీ వాసుదేవన్‌ని సన్మానించిన సామకోటి



సత్యసాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో, నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వాసుదేవన్‌ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు , అమ్మినేని కేశవ నాయుడు, నాయుడు, కంబాలపర్తి ప్రకాష్ నాయుడు, ఆరో వార్డు ఇంచార్జ్ బేకరీ నాయుడు, లక్ష్మీ నరసింహ, అంజి, సుధాకర్, సాయి ప్రసాద్, హరి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న టంగుటూరులో టీడీపీ సభ



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఈనెల 15వ తేదీన కొండేపి నియోజకవర్గస్థాయి సభ టంగుటూరులో నిర్వహిస్తున్నట్లు కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం తెలిపారు. కావున నియోజకవర్గంలోని ఎన్టీఆర్ అభిమానులు, టిడిపి శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమం



చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం, సి. మల్లవరం పంచాయితీ సత్తారు బైలు గ్రామం నుండి శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్, చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని చేపట్టిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 27వ రోజు కార్యక్రమం కొనసాగుతుంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నానికి బ్రహ్మరథం పడుతున్నారు. నాని సమస్యలు సేకరిస్తూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.

## టొమోటో గిట్టుబాటు ధరలు కోసం ఆందోళన

టొమోటో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుంటే సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు పూనుకొంటామని మాజీ ఎమ్మెల్యే టీడీపీ నాయకులు షాజహాన్ బాషా ప్రకటించారు.

శుక్రవారం మదనపల్లి టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షల రూపాయలు వెచ్చించి సాగు చేసిన టొమోటోకు గిట్టు బాటు లేకుండా రైతులు తీవ్ర మైన ఆందోళనలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రేపు బోయలపల్లిలో ఇదేం ఖర్మ కార్యక్రమం





తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఎర్రగొండపాలెం మండలంలోని బోయలపల్లిలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఏరిక్షన్ బాబు పాల్గొంటారాని తెలిపారు. కావున నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## చులకన చేయడం సబబు కాదు

రాష్ట్రంలో విద్య రంగంపై పైన, ఉపాధ్యాయుల పైన ఆకస్మిక యుద్ధం ప్రకటించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ తన విధానాన్ని తప్పకుండా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ విద్యపై ఆయన సాగిస్తున్న విష ప్రచారానికి అడ్డుకట్ట వేయక పోతే ఉపాధ్యాయ వర్గమంతా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగమంతా సజావుగా ఉందని చెప్పలేము. కానీ అంత విస్తృతమైన వ్యవస్థలో లోపాలు ఉండటం సహజమే. మరి టీచర్లను అప్రతిష్ట పాలు చేసే చర్యలకు బదులు ముందుగా లోపాలను సరిదిద్దిన తర్వాత వారు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకపోతే ఉపాధ్యాయులను నిందించవచ్చు. అనవసరంగా ప్రతి దానికి టీచర్లనే ఆడి పోసుకుంటే ఎంతో పటిష్టంగా ఉండే ఉపాధ్యాయ సంఘాలు ఎదురు తిరగడానికిఎంతో సమయం పట్టదన్న విషయం ఆ ప్రిన్సిపల్ సెక్రెటరీ గ్రహిస్తే బాగుంటుంది. విద్యా శాఖలో అధికారుల వైఖరి ఉపాధ్యాయులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. ఇప్పటివరకు ప 50 ప్రభుత్వ యాప్ లతో ఉపాధ్యాయులను వేధిస్తూ వాటిని ఆయుధంగా ప్రయోగిస్తూ విలువైన బోధన సమయాన్ని కాలరాస్తూ ఒక పథకం ప్రకారం వైసీపీ సర్కార్ విద్యారంగాన్ని నవ్వుల పాలు చేస్తూ ఉంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు చదువు చెప్పడం లేదంటూ ఉన్నతాధికారులు ప్రచారం చేయడం ప్రోత్సహించదగ్గ విషయం కానే కాదు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉండగా కూడా పలు వివాదాల కారకుడైన సదరు ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరి పెద్దల దృష్టికి కూడా వెళ్ళింది. అయినా విద్యాశాఖ మంత్రి ఆయనకు వత్తాసు పలకటం దురదృష్టంకరమే కాకుండా ఉపాధ్యాయులను అవమానించినట్లు భావించవలసి వస్తోంది. ప్రభుత్వ అండతో మరింతగా మరిబిపోవాలని ఆ ప్రిన్సిపల్ సెక్రెటరీ తన వైఖరిని అదేవిధంగా కొనసాగిస్తే ప్రభుత్వం ఉపాధ్యాయులు చూస్తూ ఊరుకోరు కదా. అధికారుల పర్యవేక్షణకు వేదిక పాఠశాల కార్యాలయం. అటువంటిది వీధులు, నివాస ప్రాంతాల్లో పంచాయతీలు పెట్టి నలుగురు ముందు గురువులు అవమానిస్తే పరిస్థితి వేరే విధంగా ఉంటుంది. అధికారులు చేసే తప్పుడు పనుల ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్న సత్యాన్ని పాలకులు ముందుగా గ్రహించాలి.

విద్యాశాఖలో ప్రభుత్వం లోటుపాట్లను ఏ కరువు పెట్టడం మొదలుపెడితే సమాజం ప్రభుత్వ పెద్దలను చీదరించుకునే పరిస్థితి వస్తోంది. జీతాలు, ఖర్చుల విషయం మంత్రులు, అధికారులు జీతాలు విషయాల్లో ఏదో పొదుపు పాటిస్తున్నట్లు పదేపదే టీచర్లకు కోట్ల రూపాయలు జీతాలు ఇస్తున్నామని చెప్పడం కూడా భావ్యం కాదు. డిఏ బకాయిలు కూడా ఇవ్వలేదు. అయినా టీచర్లు విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. డి ఎ ఎప్పుడు ఇవ్వాలి, ఎందు కోసం ఇవ్వాలో కూడా అర్థం చేసుకోలేని ప్రభుత్వ అధికారులు ఉన్నారు. పీ ఆర్ సి అంటే కోతలు విధించడం అని ప్రభుత్వ నిర్వచనం చూస్తే వారికి సలహాలు ఇస్తున్నది ఎవరో వారు తమ విషయ పరిజ్ఞానాన్ని నెమరు వేసుకోవాల్సిన అవసరం ఉంది. కీలక శాఖకు మంత్రి అయి వుండి బాధ్యతగా ఉండవలసిన వ్యక్తి కూడా పొరపాటు చేస్తున్న వారిని వెనకేసుకుని రావటం, అధికారులను ఉపాధ్యాయులను విభజించి మాట్లాడటం మానవుంటే బాగుంటుంది.

# చీకటి జీవో రద్దు ప్రజా విజయం : పిల్లి మాణిక్యరావు

జగన్మోహన్ రెడ్డి అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన జీవోనెం-1ని హైకోర్ట్ కొట్టివేయడం రాష్ట్రప్రజల విజయమని, దేశపౌరులు తమఆవేదన, బాధని నిరసనరూపంలో తెలియచేసే హక్కు, స్వేచ్ఛగా మాట్లాడే హక్కుల్ని రాజ్యాంగంకల్పిస్తే, వాటిని తన అధికారమదంతో తుంచేయాలని చూసిన ముఖ్యమంత్రికి న్యాయస్థానం సరైన విధంగా బుద్ధిచెప్పిందని టీడీపీ అధికారప్రతినిధి పిల్లి మాణిక్యరావు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "జీవోనెం-1 ద్వారా జగన్ రాజ్యాంగ విచ్ఛిన్నానికి పాల్పడుతూ, ప్రజలు, ప్రతిపక్షాల గొంతునొక్కాలనిచూస్తే నారా లోకేశ్ అదే రాజ్యాంగాన్ని చేతబూని ప్రజలస్వేచ్ఛను, ప్రశ్నించే తత్వాన్ని, రాజ్యాంగశక్తి గొప్పతనాన్ని ప్రతిఒక్కరికీ తెలియచేసేలా యువగళం పాదయాత్రలో తనపాదం కలిపాడు. జగన్ ఎంతగా తనను అడ్డుకోవాలనిచూస్తే అంతకు పదింతల పట్టుదల, ఉత్సాహంతో ప్రజలతో మమేకమవుతూ పాదయాత్రను కొనసాగి స్తున్నాడు. తన హామీలు, అసమర్థపాలనను ప్రజలు, ప్రతిపక్షాలు ప్రశ్నించకూడదన్న దురుద్దేశంతో, వారి గొంతులు నొక్కేందుకే జగన్ జీవో-1 తీసుకొచ్చాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రజలకు లెక్కలేనన్ని హామీలిచ్చాడు. అధికా రంలోకి వచ్చి ఇన్నేళ్లైనా వాటిని నెరవేర్చలేని తన అసమర్థతను, చేతగానితనాన్ని ప్రజలు, ప్రతిపక్షాలు ప్రశ్నించకూడదన్న ఉద్దేశంతో వారి గొంతులు నొక్కడానికే జీవో-1 తీసుకొచ్చా డు. జగన్ తప్పుల్ని, అవినీతి, అరాచకాలను ప్రశ్నిస్తూ, అతని హామీలను గుర్తుచేస్తున్న వారిని అణగదొక్కటానికే చీకటిజీవో -1 తీసుకొచ్చాడు. ప్రత్యేకహెూదా తెస్తాను, అమరావతి నిర్మిస్తాను, పోలవరం పూర్తిచేస్తాను, వెనుకబడిన జిల్లాల్ని అభివృద్ధిచేస్తాను, రైల్వేజోన్ సాధిస్తాను, సీపీఎస్ రద్దుచేస్తాను, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదలచేస్తాను, పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధికల్పిస్తాను, మహిళలసంతోషం కోసం మద్యాన్ని నిషేధిస్తాను, 45ఏళ్లు నిండిన మహిళలకు పింఛన్ ఇస్తాను అన్న జగన్, వాటిలో ఒక్కదాన్ని కూడా 4ఏళ్లపాలన లో నెరవేర్చిందిలేదు. అమరావతిని ఇక్కడే ఉంచుతాను అన్నావు, మరి మూడుముక్కలాట ఎందుకు ఆడుతు న్నావు అని ప్రశ్నించిన అమరావతిరైతులు, మహిళలు, ప్రజలపై ఉక్కుపాదం మోపాడు. దళితులపై అట్రాసిటీకేసులు పెట్టించి, అకారణంగా వారిని జైళ్లకుపంపాడు. జగన్ దుర్మార్గ పాలనపై గళమెత్తిన తెలుగుదేశాన్ని, ఆపార్టీనేతలు, కార్యకర్తల్ని జీవో-1 ముసుగులో తప్పుడుకేసులతో జైళ్లకు పంపించాడు.ప్రత్యేకహెూదా ఏదీ, పరిశ్రమలు ఏవీ అనిప్రశ్నించిన యువతపై, అమరావతి, పోలవరం నిర్మాణంపై తనను నిలదీసినవారిపై ముఖ్యమంత్రి తప్పుడుకేసులుపెట్టించి, అక్రమ అరెస్టులు చేయించాడు. వైసీపీ నేతల అవినీతి, అరాచకాల్ని ఎదిరించిన వారిపై దాష్టీకానికి పాల్పడ్డా డు. అధికారంలోకి వస్తే ప్రజారంజక పాలన అందిస్తానుఅన్న జగన్, ముఖ్యమంత్రి హెూదాలో ప్రజావేదికను నేలమట్టం చేసి, తనవిధ్వంసపాలనకు శ్రీకారం చుట్టాడు. జగన్ దుర్మార్గపు పా లనపై గళమెత్తిన తెలుగుదేశం నేతలు, కార్యకర్తల్ని దారుణంగా హతమార్చేందుకు జగన్ తన అధికారాన్ని ఉపయోగించాడు. టీడీపీరాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నా యుడు మొదలు ప్రధాన నాయకులందరినీ తప్పుడు కేసులతో జైళ్లకు పంపించాడు. సైకిల్ పార్టీ కార్యకర్తల గొంతు నులి మేందుకు కర్కశంగా వ్యవహరించాడు. అంతటితో ఆగకుండా తనఫ్యాక్షన్ పాలనను ఎవరూ ప్రశ్నించకూడదన్న ఉద్దేశంతో అర్థరాత్రి చీకటిజీవో -1 తీసుకొచ్చాడు. చంద్రబాబుని ప్రజలకు దూరంచేయాలన్న కుటిలబుద్ధితోనే జగన్ జీవో-1 తెచ్చాడు. జగన్ దుర్మార్గాలు, అక్రమాలని ప్రశ్నించేందుకు టీడీపీఅధినేత చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లడం మొదలు పెట్టగానే వైసీపీమూకల్ని ఆయనసభలు, సమావేశాల్లోకి చొప్పించి, వారిలో కొంత మందిని తానే బలితీసుకొని కుట్రరాజకీయంచేశాడు. గుంటూరు, కందుకూరు ఘటనల్లో చంద్రబాబువల్లే అమాయకప్రజలు చనిపోయారని చెప్పి, ఆయన్ని ప్రజలకు దూరంచేయాల న్న దుర్బుద్ధితో జీవో-1 తీసుకొచ్చాడు. చీకటి జీవోతో చంద్రబాబుకు లభిస్తున్న జనాదరణ తగ్గించాలని శతవిధాలా ప్రయత్నించాడు. దుర్బుద్ధి ముఖ్యమంత్రి దుర్మార్గాన్ని, కుటిల త్వాన్ని ప్రజలు, ప్రతిపక్షాలు నిర్భయంగా, నిర్ద్వందంగా తిరస్కరించారు. అయినా సైకో ముఖ్య మంత్రి తననిర్ణయాన్ని వెనక్కు తీసుకోలేదు. జీవో-1ను హైకోర్టు కొట్టేసిన నేపథ్యంలో దానిఆధారంగా ప్రజలు, ప్రతిపక్షాలపై పెట్టిన తప్పుడుకేసుల్ని ప్రభుత్వం తక్షణమే ఎత్తేయాలి. ప్రజలు స్వతంత్రంగా మాట్లాడుకుంటూ, దేశంలో ఎవరినైనా ప్రశ్నించే హక్కు కలిగి ఉన్నారని, ప్రభుత్వాలుఅయినా, నాయకులైనా రాజ్యాంగానికి బద్ధులేనని, జీవోనెం-1 తీసుకురావ డం ముమ్మాటికీ రాజ్యాంగవిరుద్ధమేనని రాష్ట్రహైకోర్ట్ తేల్చిచెప్పింది. న్యాయస్థానం తీర్పు జగన్ కు అతని దుర్మార్గపు ప్రభుత్వానికి చెంపపెట్టేనని చెప్పాలి. జీవోనెం-1ను కేవలం ప్రతిపక్షాలకు, ప్రజలకు మాత్రమే వర్తింపచేసిన జగన్, తానుమాత్రం యథేచ్ఛగా నియమ, నిబంధనలు ఉల్లంఘించి, తనసభలు, సమావేశాలు నిర్వహించుకున్నాడు. హైకోర్ట్ జీవో-1ని కొట్టేసిన నేపథ్యంలో, సదరుజీవోను అడ్డంపెట్టి ప్రజలు, ప్రతిపక్షనేతలపై పెట్టిన తప్పుడు కేసుల్ని తక్షణమే ఎత్తేయాలని తెలుగుదేశంపార్టీ జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. జీవో -1 ని అడ్డుపెట్టుకొని ప్రజల్ని నానా రకాలుగా హింసించిన జగన్ వారందరికీ బేషరతుగా బహి రంగ క్షమాపణలు చెప్పాలని కూడా టీడీపీ డిమాండ్ చేస్తోంది. జీవో-1తో జగన్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తే, లోకేశ్ అదే రాజ్యాంగాన్ని చేతబూని దానిగొప్పతనం, శక్తిని యువగళంయాత్రలో ప్రతిఒక్కరికీ చాటిచెప్పాడు. భారతదేశ ప్రజలందరికీ అంబేద్కర్ మహానుభావుడుఇచ్చిన రాజ్యాంగం స్వేచ్ఛా, స్వాతం త్ర్యం, సమానత్వాలు ఇచ్చింది. అలాంటి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ, జగన్ కక్షతో, కుట్రతో లోకేశ్ యువగళం పాదయాత్ర అడ్డుకోవడానికి చేయాల్సిన ప్రయత్నాలు అన్నీచేశా డు . రోడ్డుపై నడవటానికి వీల్లేదని, మైక్ లో మాట్లాడకూడదని, ఆఖరికి స్టూల్ పై కూడా నిలబడకూడదంటూ జగన్ దారుణంగా వ్యవ హరించాడు. రాజ్యాంగవిచ్ఛిన్నకారి, నియంతృత్వ పోకడలు కలిగిన జగన్ బ్రిటీష్ వారికంటే దారుణంగా ప్రవర్తించాడు. కానీ లోకేశ్ ఎక్కడా తొణక్కుండా, బెణక్కుండా రాజ్యాంగాన్నిచేతబూని తనపాదయాత్రను కొనసాగించాడు. తన అధికారమదంతో కోర్టుధిక్కరణకు పాల్పడుతున్న జగన్ పై న్యాయస్థానాలు కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. జీవోనెం-1 రాకముందు, వచ్చాకకూడా చంద్రబాబు సభలు, సమావేశాలకు వచ్చే అశేష జనవాహినిలో మార్పులేదనే వాస్తవాన్ని జగన్ గ్రహించాలి." అని మాణిక్యరావు హితవుపలికారు.



పిల్లి మాణిక్యరావు

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో పడవేసిన ఘనత జగన్‌ది. అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి ఒక్క రైతుకి నష్ట పరిహారం ఇచ్చి, ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. -బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే

# అకాల వర్షంతో నీట మునిగిన పంటకు పరిహారం ఇవ్వాలి



అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. రైతుల కష్టాలు పట్టించుకోకుండా మొద్దు నిద్రపోతున్న జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. టీడీపీ శ్రేణులు నినాదాలతో కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జిలు పలువురు మాట్లాడారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతన్నను ఆదుకోవాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ. రైతు బిడ్డలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలబడుతుందని, రైతు వ్యతిరేకి జగన్ ప్రభుత్వంపై సమరానికి సిద్ధమని చదలవాడ బాధిత రైతులకు భరోసానిచ్చారు. నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతియని రైతుల సంక్షేమం కోసం ఇన్పుట్ సబ్సిడీలు, గిట్టుబాటు ధర, మద్దతు ధరల స్థిరీకరణ రైతు భరోసా, అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. రెండు సంవత్సరాలుగా అకాల వర్షం కారణంగా రైతులు సాగు చేసిన పత్తి, మిరప, పొగాకు, మొక్కజొన్న వంటి పంటలు అకాల వర్షాలకు దెబ్బతిన్నాయని నష్టపోయిన పంటలను అంచనా వేయడంలోనూ, నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంలోనూ జగన్ది ప్రభుత్వం విఫలమైందని చదలవాడ అరవింద బాబు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు, రైతులు, రైతు సంఘం నాయకులు ఎన్నిసార్లు ఉద్యమం చేసినా జగన్ రెడ్డి ప్రభుత్వానికి చలనం లేదని దున్నపోతు మీద వర్షం పడినట్లుగా వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. జగన్‌కు పాలన చేత కాదని ప్రభుత్వ సలహాదారులు, వైసీపీ గుండాల చేతిలో కీలుబొమ్మగా మారారని వైసీపీ ప్రభుత్వం పీకల్లోతు అవినీతిలో కోరుకుపోయిందని డా??చదలవాడ అరవింద బాబు విమర్శించారు. వైసీపీ అవినీతి, అక్రమాలతో సమాజంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. జగన్ ప్రజల్లోకి వచ్చి తిరగాలంటే భయపడుతున్నారని పరదాల మాటున దాక్కొని బహిరంగ మీటింగులకు పాల్గొంటున్నారన్నారు.

# ప్రజల పక్షాన భారత రాజ్యాంగం



భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ రచించిన ప్రజా రాజ్యాంగం గెలిచిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు వ్యాఖ్యానించారూ. ప్రతిపక్షాల గొంతు నొక్కాలని వైసిపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబర్ 1 ని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసిందని గంటా నూకరాజు గుర్తుచేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గరనుండి ప్రజా వ్యతిరేక పాలనకు శ్రీకారం చుట్టారని చెప్పడానికి ఈ తీర్పే రుజువని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు నిరసనలు తెలియజేయవచ్చని, వారి హక్కులను కాలరాసే అధికారం ఎవరికీ లేదని హై కోర్టు వ్యాఖ్యానించాడ%శీ% ధర్మపోరాటం గెలిచిందని అన్నారు. ఇప్పటికైనా వైసిపీ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు స్వస్తి పలకాలని అన్నారు. ఈమధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు ఇద్దరు ఐఎఎస్ అధికారులకు హై కోర్టు శిక్ష వేసిన సంగతి ముఖ్యమంత్రి గమనించాలని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు ఉన్నత అధికారులు బలవుతున్నారన్న సంగతి మరచిపోకూడదని అన్నారు. డా. అంబేద్కర్ భారత దేశానికి మంచి భవిష్యత్ ఇవ్వాలని, ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించాలన్న లక్ష్యంతో అపురూపమైన రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ఏ ముఖ్యమంత్రి కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోలేదని, నేడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని చెప్పారు. ర్యాలీలు, సభలు, సమావేశాలు, నిరసనలు చేయడం ప్రజా హక్కని, అది వారి జీవన సమస్య అని అన్నారు. ప్రభుత్వాలు తప్పులు చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకుంటారా.? అని ధర్మాసనం తీర్పు ఇవ్వడం, జిఓ నెంబర్ 1ని కొట్టివేయడం ప్రజల గెలుపని గంటా నూకరాజు అన్నారు.

## మహానాడు కమిటీలో ప్రత్తిపాటికి అవకాశం



మహానాడు కమిటీలో మాజీమంత్రి ప్రత్తిపాటికి స్థానం ఈ నెల 27, 28, 29 తేదీలలో రాజమండ్రిలో జరగనున్న టీడీపీ మహానాడుకు పార్టీ అధిష్టానం 15 కమిటీలను నియమించింది. సభ, ప్రాంగణ కమిటీలో మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావుకు కమిటీలో స్థానం కల్పించి బాధ్యతలు అప్పగించారు. ఈ శుక్రవారం సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## ఇల్లు దగ్ధమైన భాదితులకు టిడిపి ఇంచార్జ్ కాగిత చేయూత



పెడన నియోజకవర్గం గూడూరు మండలం రామానుజ ఉత్తర్లపల్లి గ్రామంలో ఇటీవల చోరగుడి పెద్ద యేసుబు అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు దగ్ధమైన సందర్భంగా శు క్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్, చోరగుడి పెద్ద యేసుబు కుటుంబానికి 5000 రూపాయలు నగదుతోపాటు బియ్యం కట్టను అందించడం జరిగింది. చోరగుడి పెద్ద యేసుబు ఇల్లు కట్టుకోడానికి కుడా తెలుగుదేశం పార్టీ తరపున సహకరం ఉంటుందని ఈ సందర్భంగా పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ బాధితుడికి హామీ ఇద్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, పార్టీ నాయకులు గోపి నాగబాబు, బొర్రా శ్రీనివాసరావు, పోతుల రాము, పాలగాని సిద్దు, మట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి



పుట్టపర్తి నియోజకవర్గం, మాజీ మంత్రివర్యులు డాక్టర్ పల్లె రఘునాధ రెడ్డి ఆదేశాల మేరకు మన రాష్ట్రానికి ఇదేం కర్మ ప్రోగ్రాం కొత్తచెరువు టౌన్ గాంధీ నగర్‌లో శు క్రవారం నిర్వహించారు. దాదాపు 102 కుటుంబాల ఇంటికి వెళ్లి వారి సమస్యలు గూర్చి వివరించగా నాగుల కట్ట దగ్గర చెత్తచెదారం శుభ్రం చేయట్లేదని, డ్రైనేజ్ సమస్యలు, రేషన్ బియ్యం ఇవ్వకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఈ 102 కుటుంబాల తరపున 165 మిస్డ్ కాల్స్ 9261292612 నెంబర్ కి ఇచ్చారు. ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే, రాబోయే 2024 ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడు గెలవాలన్నారు. అదేవిధంగ పుట్టపర్తి నియోజకవర్గంలో డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికా ర ప్రతినిధి సాలక్క గారి శ్రీనివాసులు , టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు , పుట్టపర్తి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు రాజు, లోచర్ల మాజీ ఎంపీటీసీ సుధాకర్, హిందూపురం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు నాగమణి, శ్రీనివాస చౌదరి , బండ్లపల్లి మాజీ ఎంపీటీసీ సురేష్ నాయుడు, నియోజకవర్గం తెలుగు రైతు గాజుల చంద్రమోహన్, మైలేపల్లి శివ, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన ? టీడీపీ నాయకులు



రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణాన్ని టీడీపీ నాయకులు శు క్రవారం పరిశీలించారు. 19 నుంచి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరగనున్న మెగా క్రికెట్ టోర్నీకి టీడీపీ నాయకులు ఏర్పాటు చేస్తున్నారు. టోర్నీకి హజరయ్యే క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



మోడీ రెడియో కార్యక్రమానకి హాజరుకాకపోతే శిక్షించడమేంటి? ఇప్పటివరకు మన్‌కి బాత్ కార్యక్రమం ఒక్కసారిగా వినలేదు. నన్నుకుడా ఇంట్లో నుంచి వారం రోజులు బయటకు రాకుండా శిక్షిస్తారా? ఇది తీవ్రంగా ఆందోళన చెందాల్సిన విషయం. - మహువా మొయిత్రా, టిఎంసీ ఎంపీ

# అందరి చూపూ స్పీకర్‌వైపే!

## 16 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోక తప్పదు



గతేడాది మహారాష్ట్రలో శివసేనలో తిరుగుబాటు తరువాత ఉద్ధవ్ ఠాక్రే నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం స్థానంలో తిరుగుబాటు నాయకుడు ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. దీనిపై గురువారం సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు మైలురాయి వంటిది. గవర్నర్, స్పీకర్ ఇద్దరినీ అత్యున్నత న్యాయస్థానం తప్పుపట్టింది. దీనితో ఉద్ధవ్‌కు నైతిక విజయం లభించినట్లయింది. ఈ తీర్పు నేపథ్యంలో తిరుగుబాటు చేసిన 16 మంది శివసేన ఎమ్మెల్యేల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. దాంతో అందరి దృష్టి స్పీకర్ నార్వేకర్‌పై పడింది. షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడం తప్ప స్పీకర్‌కు మరో మార్గం లేదని నిపుణులు చెబుతున్నారు. స్పీకర్ అనర్హత పిటిషన్లపై సహేతుకమైన వ్యవధిలోగా నిర్ణయం తీసుకోవాలని మహారాష్ట్ర రాజకీయ వివాదం కేసులో గురువారం సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో ఇప్పుడు అందరి దృష్టి స్పీకర్ రాహుల్ నార్వేకర్‌పై పడింది. నార్వేకర్ దక్షిణ ముంబైలోని కొలాబా ప్రాంతంలో పుట్టి పెరిగారు. యువ నాయకుడిగా శివసేనలో చేరారు. సేనను విడిచిపెట్టి 2014లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ)లో చేరారు. మావల్ నియోజకవర్గం నుంచి లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిజెపిలో చేరి కొలాబా అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికయ్యారు. 16 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంపై మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్ త్వరగా నిర్ణయం తీసుకోవాలని శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాకరే శుక్రవారం డిమాండ్ చేశారు. ఆయనపై ప్రస్తుతం ఇదే అంశంపై ఒత్తిడి పెరుగుతోంది. సుప్రీంకోర్టు తీర్పుతో నైతిక విజయం సాధించిన శక్తితో ఉద్ధవ్ ఇప్పుడు స్వరం పెంచారు. సుప్రీం కోర్టు తీర్పు శివసేన ఉద్ధవ్ వర్గానికి వెయ్యి ఏనుగుల బలమిచ్చినట్లయింది. 16 మంది ఎమ్మెల్యేల అనర్హత వేటు విషయంలో త్వరగా తేల్చమని తాను స్పీకర్‌కు లేఖ రాయనున్నట్లు ఉద్ధవ్‌కు అత్యంత సన్నిహితుడు అనిల్ పరబ్ ప్రకటించారు. తమ నుంచి విడిపోవడం ద్వారా 16 మంది ఎమ్మెల్యేలకు అందిన గౌరవం తాత్కాలికమేనని ఉద్ధవ్ వ్యాఖ్యానించారు. రాజీనామా చేయకుంటే మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేవారని తనను గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉటంకిస్తూ, తనను బలపరీక్షకు పిలవడం వంటి గవర్నర్ చర్యలు చట్టవిరుద్ధమని స్పష్టంగా సుప్రీంకోర్టు చెప్పిందని ఠాక్రే గుర్తుచేశారు. దీని అర్థం ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం చట్టవిరుద్ధమైనదని. తాను నైతికతతో రాజీనామా చేసినందున తన నిర్ణయంతో సంతృప్తి చెందానని ఆయన పేర్కొన్నారు. ఆయన శివసేన-భారతీయ జనతా పార్టీని "చివరి కోర్టు"లో ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం కూడా చేశారు. ఇది రాష్ట్ర ప్రజలదని ఆయన అన్నారు.

## న్యాయాధికారుల పదోన్నతులపై 'సుప్రీం' స్టే



గుజరాత్‌లోని 68 మంది జ్యుడీషియల్ అధికారుల పదోన్నతిపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే విధించింది.ద వీరిలో పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించి రెండేళ్ల జైలు శిక్ష విధించిన సూరత్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ హరీష్ హస్ముఖ్ భాయ్ వర్మ కూడా ఉన్నారు. న్యాయస్థానం చట్టబద్ధతను పరిశీలిస్తున్నప్పుడే రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులకు నోటిఫికేషన్ ఇచ్చింది. గుజరాత్ ప్రభుత్వం చేసిన సిఫార్సులకు వ్యతిరేకంగా మెరిట్ లిస్ట్‌లో చేరని ఇద్దరు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అదనపు అనుకూలత పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలని నిబంధనలు చెబుతున్నప్పటికీ సీనియారిటీ-కమ్-మెరిట్ సూత్రం ఆధారంగా మార్చి నోటిఫికేషన్ ద్వారా నియామకాలు జరిగాయని వారు ఆరోపించారు.

## డిపిఎస్‌కు మళ్లీ బాంబు బెదిరింపు

ఢిల్లీలోని ఢిల్లీ పబ్లిక్ స్కూలుకు గురువారం బాంబు బెదిరింపు వచ్చింది. ఇలా ఈ స్కూలుకు రావడం ఈ నెలలో ఇది రెండోసారి. ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు అందుకున్న రెండు వారాల తర్వాత ఢిల్లీ పబ్లిక్ స్కూల్, మధుర రోడ్‌కి గురువారం సాయంత్రం మళ్లీ స్పైల్ మెయిల్ వచ్చింది. పాఠశాల అధికారులు పోలీసులకు సమాచారం అందించగా, బాంబు నిర్వీర్య స్క్వాడ్‌తో పాటు ఘటనా స్థలానికి చేరుకున్నారు.
ఆవరణలో అమర్చిన బాంబు బూటకమని తేలిందని పోలీసులు శుక్రవారం వార్తా సంస్థ పిటిఐకి తెలిపారు.

## రెజ్లర్ల నిధుల సేకరణ



జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న రెజ్లర్లు క్రౌడ్ ఫండింగ్ వైపు మొగ్గు చూపారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) పక్కన పెట్టిన చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై పోరాటాన్ని కొనసాగించడానికి నాలుగు రోజుల్లో రూ. 6 లక్షలు సేకరించారు. ఆన్‌లైన్ మోసం ఆందోళనల కారణంగా రెజ్లర్లు నగదు విరాళాలను ఎంచుకున్నారు. అంతేకాకుండా నిరసన ప్రదేశంలో రోజువారీ ఖర్చులు నీరు, ఆహారం, ఇతర ఖర్చులు, మొత్తం రూ. 1.5-1.8 లక్షలు.

## క్రీడా మంత్రిత్వ శాఖకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసు

లైంగిక వేధింపుల ఆరోపణలను పరిష్కరించడానికి రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ), మరో నాలుగు ఇతర సంస్థలకు అంతర్గత ఫిర్యాదుల కమిటీ లేదని నివేదికలపై ఎన్‌హెచ్‌ఆర్‌సి గురువారం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు నోటీసు జారీ చేసింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఐఏ), బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ), డబ్ల్యుఎఫ్ఐ, అనేక ఇతర జాతీయ క్రీడా సమాఖ్యలకు కూడా నోటీసులు పంపింది. హక్కుల ప్యానెల్ జారీ చేసిన ప్రకటన ప్రకారం, చట్టం ప్రకారం అవసరమైన ఐసీసీ లేదా సరిగ్గా పనిచేసే ఐసీసీని కలిగివుండాలి. మహిళా గ్రాప్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలపై డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు రెజ్లర్లు ఇక్కడి జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేస్తున్న తరుణంలో ఈ నోటీసులు వచ్చాయి. మీడియా నివేదికలోని విషయాలు నిజమైతే, చట్టాన్ని ఉల్లంఘించడమే కాకుండా, క్రీడాకారుల చట్టపరమైన హక్కులు మరియు గౌరవంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఆందోళన కలిగించే విషయమని కమిషన్ గమనించింది.

## యూపీ ఫోమ్ ఫ్యాక్టరీలో అగ్ని: నలుగురు సజీవ దహనం

షార్ట్ సర్క్యూట్ కారణంగా యూపీలోని ఫోమ్ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగడంతో నలుగురు కార్మికులు మృతి చెందగా, మరో నలుగురికి గాయాలయ్యాయి. మంటలను ఆర్పిన తర్వాతే మృతుల కాలిపోయిన మృతదేహాలు లభ్యమయ్యాయి. ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా బాధిత కుటుంబ సభ్యులు నిరసనకు దిగడంతో యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## నేడు కర్ణాటక ఫలితాలు

రాజకీయ పక్షాలే కాకుండా దేశ ప్రజలంతా ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న నేపథ్యంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి. ఇందుకు తగిన ఏర్పాట్లు ఎన్నికల అధికారులు చేస్తున్నారు. గత బుధవారం జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యే హోరాహోరీ పోరు ఉంటుంది. హంగ్ అసెంబ్లీకి అవకాశం ఉన్నందున ఓటర్లలో ఉత్కంఠ నెలకొని ఉంది. బీజేపీకి చెందిన ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, కాంగ్రెస్ పెద్దలు సిద్ధరామయ్య, డీకే శివకుమార్, జేడీ(ఎస్) హెచ్‌డీ కుమారస్వామి సహా పలువురి ఎన్నికల అదృష్టం శనివారం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 36 కేంద్రాల్లో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుంది.

## మహిళల కోసం పింక్‌పార్కులు

అన్ని ఎంసీడీ వార్డుల్లో మహిళలకు మాత్రమే 'పింక్ పార్కులు' ఏర్పాటు చేసేందుకు స్థలాలను గుర్తించే పని ప్రారంభించినట్లు ఢిల్లీ డిప్యూటీ మేయర్ ఆలే మొహమ్మద్ ఇక్బాల్ శుక్రవారం తెలిపారు. ఢిల్లీ నగరంలో మహిళలకు "మరింత సౌకర్యవంతమైన స్థలం" కల్పించడమే కాకుండా అనేక సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ఉందని ఆయన చెప్పారు. 'ఇటీవల ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో జరిగిన సమావేశంలో పాత ఢిల్లీలోని నా వార్డు (చాందినీ మహల్)లో పింక్ పార్క్ ఉదాహరణను ఉదహరించి, అన్ని వార్డుల్లో అటువంటి పార్కులు ఏర్పాటు చేయవచ్చని సూచించా'నని ఇక్బాల్ చెప్పారు.

## మాజీ అగ్నివీరులకు రైల్వేలో రిజర్వేషన్లు

భారతీయ రైల్వేలు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో అగ్నివీర్లకు నాన్-గెజిటెడ్ పోస్టులలో 15% క్యుములేటివ్ రిజర్వేషన్‌ను అందిస్తాయి. దానితో పాటు వయస్సు సడలింపు, ఫిట్‌నెస్ పరీక్షల నుంచి మినహాయింపు. ఇతర క్షితిజ సమాంతర రిజర్వేషన్ కేటగిరీల మాదిరిగానే లెవల్ 1లో 10%, లెవెల్ 2, అంతకంటే ఎక్కువ నాన్ గెజిటెడ్ పోస్టులలో 5% రిజర్వేషన్ ఉంటుంది. శారీరక సామర్థ్య పరీక్షల నుంచి మినహాయింపు కూడా అందిస్తారు.

ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/

రష్యా అక్రమిత ప్రాంతాల నుంచి ఆ దేశ దళాలను వెనక్కి పంపించడానికి కొంత సమయం పడుతుంది. యుద్ధంలో రెండో పర్వం ఇప్పుడు ప్రారంభించడం మాకు సాధ్యమే. కానీ అలా చేస్తే ప్రజల ప్రాణాలు కోల్పోతారు. - జెలెన్‌స్కీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు



# ఉగ్రవాద ఉన్మాదం!

## మయన్మార్‌లో సైన్యం బీభత్సం
## గ్రామాలకు గ్రామాలే మటుమాయం
## మృత్యుఘోషతో మరణమృదంగం

మయన్మార్‌లో పరిస్థితులు ప్రపంచమానవాళిని ఉలికిపాటుకు గురిచేస్తున్నాయి. ఉపగ్రహ చిత్రాలు మయన్మార్ సాగింగ్ ప్రాంతంలోని గ్రామాలను బూడిదగా చూపుతున్నాయి. సైన్యం ప్రత్యర్థుల ఇళ్లను తగులబెడుతోందని, పారిపోలేని వారిని చంపేస్తోందనే సమాచారం మానవత్వాన్ని ఉలికిపాటుకు లోనయ్యేలా, ఉన్మాద టెర్రరిజాన్ని మరిపించేలా చేస్తున్నాయి. సెంట్రల్ మయన్మార్‌లోని కోనే యివార్ గ్రామస్థులు పారిపోవడానికి రెండు గంటల సమయం మాత్రమే ఉంది. ఇది గత ఫిబ్రవరి 28వ తేదీ... ఉత్తరం, పశ్చిమాన ఉన్న ప్రధాన రహదారుల వెంట సైనికుల బృందాలు గ్రామాన్ని సమీపిస్తున్నాయి. ఒకే ఒక మార్గం ఉంది. యమ ప్రవాహంపై ఒక చిన్న వంతెనతో తూర్పున ఒక మురికి మార్గం. వంతెన కేవలం మోటర్‌బైక్‌లను మాత్రమే తీసుకెళ్లగలదు, కార్లు లేదా ఎద్దుల బండ్లు వెళ్లలేవు. దాదాపు 1,000 మంది ఉన్నామని, అందరికీ నిష్క్రమణ మార్గం ఒకటేనని కోనే యివార్ నివాసి క్యావ్ హ్సన్ ఓ అన్నారు. సైనికులు కోనే యివార్‌లోకి ప్రవేశించిన కొద్దిసేపటికే గ్రామమంతా పొగమేఘాలు ఆవరించాయి. దాదాపు 600 కుటుంబాలుండే గ్రామం మరుసటి రోజుకు బూడిద కుప్పలా మారింది. సగానికి పైగా



ఇళ్లు నేలమట్టమయ్యాయి. విధ్వంసం రోజంతా గ్రామం నుంచి పారిపోయిన గ్రామస్తులు మరునాడు తిరిగొచ్చేసరికి రెండు మృతదేహాలు వారికి స్వాగతం పలికాయి. ఇంటి శిథిలాల్లో కాలిపోయిన మూడో మృతదేహం కనుగొన్నారు. ఆ గ్రామస్తులు ఒట్టి అమాయకులని, పాలక సైనిక ప్రభుత్వం జుంటాకు వ్యతిరేకులు కారని చెబుతున్నారు. 2021 ఫిబ్రవరిలో తిరుగుబాటులో ప్రభుత్వం కూల్చివేయబడిన మయన్మార్‌లో జైలు పాలైన నాయకురాలు ఆంగ్ సాన్ సూకీకి మద్దతుగా కోనే యివార్ ఉండడమే ఈ విధ్వంసానికి కారణం. తిరుగుబాటు కోనే యివార్ సహా దేశవ్యాప్తంగా సామూహిక నిరసనలను ప్రేరేపించింది.

ఇక్కడ నివాసితులు దాదాపు రోజువారీ ధిక్కార ప్రదర్శనలతో వీధుల్లోకి వచ్చారు. వాటిని అత్యంత క్రూరంగా మిలిటరీ అణచివేసింది.

యాంగోన్, మాండలే యొక్క అతిపెద్ద నగరాలతో సహా దేశవ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో నిరాయుధ నిరసనకారులను కాల్చి చంపింది. శాంతియుత మార్గాల ద్వారా మార్పును పొందడం అసాధ్యమని భావించి ప్రజలు సైన్యానికి వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టారు.

ఈ రెండేళ్లలో మిలటరీ కనీసం 2,940 మంది పౌరులను చంపిందని, 17,000 మందికి పైగా నిర్బంధించిందని, మయన్మార్‌లో మానవ హక్కుల విపత్తు పరిస్థితిని సృష్టించిందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. విచక్షణారహిత వైమానిక దాడులు, ఫిరంగి షెల్లింగ్, దాని పాలనను వ్యతిరేకించే సమూహాలతో ఘర్షణలు - జాతి సాయుధ సమూహాలు, పీపుల్స్ డిఫెన్స్ ఫోర్సెస్ అనే పౌర మిలీషియాలతో సహా - దేశవ్యాప్తంగా 1.5 మిలియన్ల కంటే ఎక్కువ మంది ప్రజలను స్థానభ్రంశం చేసింది.17.6 మిలియన్ల మందిని విడిచిపెట్టారు. ఒక్క సగాయింగ్‌లోనే కనీసం 1,200 హత్యలు, పదివేల గృహాలను ధ్వంసం చేయడం వంటి వాటిని నమోదు చేసినట్లు ఐరాస పేర్కొంది.

## గాజ గజగజ

### 30 మంది పాలస్తీనియన్లు మృతి

రోజురోజుకు పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ దాడులు పెరుగుతుండడంతో గాజా గజగజలాడుతోంది. ఇజ్రాయెల్ తాజా దాడుల్లో కనీసం 30మంది పాలస్తీనియన్లు మరణించారు. వైమానిక దాడుల్లో మరణించిన వారిలో మహిళలు, పిల్లలు, ఇస్లామిక్ జిహాద్ నాయకులున్నారు. అయితే గాజా రాకెట్ కాల్పులకు ఇజ్రాయెల్‌లో ఒక వ్యక్తి మృతిచెందాడు. ఇజ్రాయెల్ మంగళవారం నుంచి గాజా స్ట్రిప్‌పై వైమానిక దాడుల్లో 30 మంది పాలస్తీనియన్లను మృతులుకాగా 90 మందికి పైగా గాయపడినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. బాధితుల్లో ఆరుగురు పిల్లలు, ముగ్గురు మహిళలు, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ రాకెట్ ఫోర్స్ అధిపతి, అతని డిప్యూటీ ఉన్నారు. గాజాలోని పాలస్తీనా వర్గాలు ఇజ్రాయెల్‌లోకి ముట్టడి చేయబడిన తీరప్రాంత ఎన్‌క్లేవ్ నుంచి ప్రతీకారంగా రాకెట్లను కాల్చడం



కొనసాగించాయి.

గురువారం ఒక వ్యక్తి మరణించాడు. ఈజిప్ట్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ఫలించేటట్లు కనిపించడం లేదు. తాము అత్యంత ప్రమాదకర, రక్షణాత్మక స్థితిలో ఉన్నామని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఒక వైమానిక స్థావరాన్ని సందర్శించినప్పుడు విడుదల చేసిన వీడియో టేప్ ప్రకటనలో తెలిపారు. తమకు హాని చేయడానికి వచ్చే వ్యక్తుల జీవితాలు ముగిసినట్లుగానే భావించాలనే రీతిలో ఆయన మాటలున్నాయి.

## ఉక్రెయిన్‌కు యుకె క్రూయిజ్ క్షిపణులు

రష్యా బలగాల దాడులన తిప్పికొట్టేందుకు ఉక్రెయిన్‌కు సుదూర క్రూయిజ్ క్షిపణులను యు.కె. పంపుతోంది. ఈ విషయాన్ని గురువారం యుకె రక్షణశాఖమంత్రి బెన్ వాలెస్ తెలిపారు. స్టార్మ్ షాడో క్షిపణులను విరాళంగా అందజేస్తున్నామని హౌస్ ఆఫ్ కామన్స్‌లో మంత్రి ప్రకటించారు. ఇంతకు మించి వివరాలు ఆయన తెలపలేదు.

## ఆస్ట్రేలియా బ్లాక్‌టౌన్‌లో 'ఖలిస్తాన్' ప్రచార కార్యక్రమం రద్దు

ఆస్ట్రేలియాలో రోజురోజుకూ పెరుగుతున్న ఖలిస్తాన్ ప్రచార కార్యక్రమం వల్ల వస్తున్న బెదిరింపులపై వందలాది ఫిర్యాదులు వస్తుండడంతో బ్లాక్‌టౌన్ సిటీ కౌన్సిల్ సిడ్నీలో న్యాయం కోసం సిక్కులు ప్లాన్ చేసిన ప్రచార ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా టుడే తెలిపింది. బ్లాక్‌టౌన్ లీజర్ సెంటర్ స్టాన్‌హోప్‌లో జరగాల్సిన ప్రచార కార్యక్రమం కోసం బుకింగ్ ఇప్పుడు భద్రతా సంస్థల సలహా మేరకు రద్దు చేశారు. సిక్కులు ఫర్ జస్టిస్ ప్రచార కార్యక్రమం ద్వారా పోస్టర్లు, బ్యానర్లతో ఉగ్రవాదులను ప్రశంసిస్తున్నారని ఫిర్యాదు చేసిన వ్యక్తుల్లో అరవింద్ గౌర్ ఒకరు.

కౌన్సిల్ అధికారులు అనధికారిక బ్యానర్లు మరియు పోస్టర్లను తొలగిస్తున్నారని, వారు (న్యూ సౌత్ వేల్స్) పోలీసుల నుంచి సలహా కోరారని వివరిస్తూ కౌన్సిల్ సభ్యుడు కెర్రీ రాబిన్సన్ నుంచి తనకు సమాధానం అందిందని గౌర్ ది ఆస్ట్రేలియా టుడేతో చెప్పారు.

## కాలిఫోర్నియాలో భూకంపం



రిక్టర్ స్కేలుపై 5.5 తీవ్రతతో భూకంపం ఉత్తర కాలిఫోర్నియాను తాకింది. దీని ప్రభావం ఆ ప్రదేశమంతా కనిపించింది. దీని ప్రభావం శాక్రమెంటో వరకు చేరుకుంది. నివాసితులు భయంతో వణికిపోయారు. పెద్దగా నష్టం జరగనప్పటికీ, సంభావ్య అనంతర ప్రకంపనల కోసం అధికారులు సిద్ధంగా ఉండాలని కోరారు. తొలుత 5.7 తీవ్రతతో నమోదైన భూకంపం 1.5 కి.మీ పరిధిలో సంభవించింది.

## ట్విట్టర్ కొత్త సీఈఓ లిండా యాకారినో?

ట్విట్టర్, దాని మాతృ సంస్థ ఎక్స్ కార్పొరేషన్ కోసం కొత్త సీఈఓని నియమించుకున్నట్లు టెస్లా సీఈఓ ఎలోన్ మస్క్ వెల్లడించారు. ఎన్‌బిసి యూనివర్సల్ నుంచి పవర్‌హౌస్ అయిన లిండా యాకారినో పగ్గాలు చేపట్టవచ్చని పుకార్లు వ్యాపించాయి. ఈ వార్తల తరువాత టెస్లా షేర్లు పెరిగాయి.

## ఇమ్రాన్ పార్టీకి చెందిన ? ఇద్దరు సీనియర్ నేతల అరెస్టు

అవినీతి కేసులో ఇమ్రాన్‌ఖాన్ అరెస్టయిన తర్వాత దేశంలో రాజకీయ గందరగోళం చెలరేగుతున్న నేపథ్యంలో పాకిస్తాన్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీపై విరుచుకుపడుతుండగా పిటిఐ పార్టీకి చెందిన ఇద్దరు సీనియర్ నేతలను శుక్రవారం అరెస్టు చేశారు. కేంద్ర మానవ హక్కుల మాజీ మంత్రి షిరీన్ మజారీని ఆమె ఇంటి నుంచి అరెస్టు చేశారు. మజారీ కుమార్తె, న్యాయవాది అయిన ఇమాన్ హజీర్-మజారీ, మాజీ మంత్రిని అరెస్టు చేయడానికి సాదాసీదా పురుషులు బలవంతంగా తన ఇంటికి ప్రవేశించడాన్ని చూపించే వీడియోను ట్విట్టర్‌లో పంచుకున్నారు.

## సుడాన్‌లో ఘర్షణలకు ఆజ్యం పోస్తున్న మతపర హింస

దక్షిణ సూడాన్‌లో జరిగిన పోరులో డజన్ల కొద్దీ పౌరుల మరణాలు. అల్లకల్లోలమైన డార్ఫర్ ప్రాంతంలో మతపరమైన హింస చెలరేగడం, ఆఫ్రికా మూడో అతిపెద్ద దేశంలోని సరిహద్దు ప్రాంతాల్లోని కమ్యూనిటీలు ఇద్దరు ప్రత్యర్థి జనంల్ల మధ్య రక్తపాత పోటీలోకి దిగుతున్నాయనే భయాలకు ఆజ్యం పోశాయి.

# వ్యవసాయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

పురుగుల మందులు చల్లిన తర్వాత ఆరోగ్యంలో ఏదైనా తేడా అనిపిస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్లడం మంచిది. ఖాళీ డబ్బాలను భూమిలో పాతిపెట్టాలి. పురుగుల మందులు చల్లిన తర్వాత స్నానం చేయాలి. దుస్తులను ఉతికించాలి.





## కూరగాయల సాగుకు నేలలు సిద్ధం చేయండిలా?

నేల స్వభావం, నాణ్యత మీద కూరగాయల దిగుబడి ఉంటుంది. ఇసుక నేలల్లో అయితే మొక్కలు మూలాలను చేరేందుకు గాలిని పుష్కలంగా ఇస్తాయి. ఈ నేలలు త్వరగా పారుతాయి. కంపోస్ట్ వేసి ఆకులను కత్తిరిస్తే మొక్క పెరుగుదల బాగా ఉంటుంది. బంకమట్టి నేలలో నీరు మొక్కల మూలాలను చేరుకోవడానికి అనుమతించదు. దీంతో మొక్క ఎదుగుదల ఆగిపోతుంది. దీంతో కంపోస్ట్, తురిమిన ఆకులు, పీట్ నాచు, జిప్సం వంటి సేంద్రియ ఎరువులను అందించాలి.



## పశువుల్లో కృత్రిమ గర్భధారణే మేలు

పశువుల్లో కృత్రిమ గర్భధారణతోనే గర్భం దాల్చే అవకాశాలు ఎక్కువ ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు. పాడి రైతులు పశువు ఎదకు వచ్చిన సమయాన్ని గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించాలంటున్నారు. వెటర్నరీ వైద్యుల వద్ద విదేశీ జాతులకు చెందిన దున్నలు, ఎద్దుల వీర్యం ఉంటుందని, ఆ బ్రీడ్ సాధారణ పశువుల కంటే ఎక్కువ పాలనిచ్చే సామర్థ్యం కలిగి ఉంటుందని పేర్కొంటున్నారు. దీని ద్వారా మేలు జాతి దూడలు ఉత్పత్తవుతాయంటున్నారు.

# వేసవి దుక్కులతో బోలెడు లాభాలు

*వేసవిలో దుక్కి దున్నడాన్ని రైతులు వృథా ఖర్చుగా భావిస్తుంటారు. దీంతో యాసంగి పంటల కోతల తర్వాత మళ్లీ వర్షాకాలం వచ్చే వరకు నేలను దుక్కి చేయకుండా వదిలేస్తుంటారు. కానీ.. వేసవి దుక్కుల వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని, కర్బన శాతం, నీటిని నిలుపుకొనే శక్తి పెరుగుతుందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.*

వేసవి దుక్కులు చేయకుంటే..
వేసవి దుక్కులు దున్నకుంటే కలుపు మొక్కలు విపరీతంగా పెరిగి నీటిని, పోషక పదార్థాలను గ్రహించి భూసారం తగ్గడానికి కారణమవుతాయి. భూమిలోని లోతైన పొరల నుంచి కూడా తేమను తీసుకుంటూ, ఆవిరి రూపంలో బయటకు పంపుతాయి. దీని వల్ల ముడి పోషకాల కొరత ఏర్పడి తర్వాత వేసే పంటలకు అత్యధిక మోతాదులో రసాయన ఎరువులు వాడాల్సి వస్తుంది. పంట కోత తర్వాత దుక్కి దున్నకుండా వదిలివేయడంతో వర్షాకాలం వచ్చిన తర్వాత భూమిని సిద్ధం చేసేందుకు ఆలస్యమవుతుంది. దీంతో పంటను సరైన సమయంలో విత్తుకోలేరు.

**కలుపు నివారణ :** కలుపు మొక్కలు పంటకు ప్రత్యక్షంగా నష్టం కలిగించడంతోపాటు పరోక్షంగా చీడపీడలకు ఆశ్రయం ఇచ్చి, పంట నష్టానికి కారణమవుతాయి. వేసవి దుక్కులతో బహువార్షిక కలుపు మొక్కలైన తుంగ, గరిక, రెల్లదర్భ వంటివి నాశనమవుతాయి.

### వేసవి దుక్కులతో లాభాలివి..

చీడపీడల నివారణ : వేసవి కాలంలో చీడ పురుగులు, తెగుళ్లను కలుగజేసే శిలీంధ్రాలు భూమిలో ఆశ్రయం పొందుతాయి. వేరుశనగ, చెరుకు, పండ్ల చెట్లను ఆశించే వేరు పురుగులు.. అపరాలు, పత్తి, కంది మొదలైన పంటలను ఆశించే పచ్చపురుగు, లద్దెపురుగు, బొంతపురుగు, దాసరి పురుగులు కోశస్థ దశలో భూమిలోనే ఉంటాయి. తొలకరి వర్షాలు కురిసినప్పుడు రెక్క పురుగులు ప్యూపాల నుంచి బయటకు వచ్చి, పంటలను ఆశించి నష్టపరుస్తాయి. వేసవిలో లోతు దుక్కులు చేయడం వల్ల నేలలో ఉన్న చీడపురుగుల కోశస్థ దశలు, గుడ్లు బయటపడి ఎండ వేడికి చనిపోతాయి.

**నేలలో నీటి నిల్వ పెంపు :** వేసవి దుక్కులను వాలుకు అడ్డంగా చేసుకోవాలి. వాలు వెంట దున్నితే నేల కోతకు గురై సారవంతమైన మట్టి కొట్టుకుపోతుంది. వేసవి దుక్కులు చేసే ముందు పశువుల ఎరువు గానీ, కంపోస్టు గానీ, చెరువు మట్టి గానీ వెదజల్లితే భూమికి తేమను నిలుపుకొనే శక్తి పెరుగుతుంది.

**నేల గుల్లబారుతుంది :** వేసవి చేసినప్పుడు, ఆ తర్వాత తొలకరి వర్షాలకు దున్నినప్పుడు నేల గుల్లబారుతుంది. దాంతో మొక్కల వేర్లు బాగా విస్తరిస్తాయి. చేసే సూక్ష్మజీవులు వృద్ధి చెందడంతోపాటు వానపాముల సంతతి గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

**పంట అవశేషాల సద్వినియోగం :** లోతు దుక్కి దున్నినప్పుడు పంట అవశేషాలు, కలుపు మొక్కలు, పంటల నుంచి రాలిపడిన ఆకులు నేలలో కలిసి సేంద్రియ ఎరువుగా మారుతాయి. దీంతో నేలలో సేంద్రియ కర్బన శాతం, పోషక పదార్థాలు పెరిగే అవకాశం ఉంటుంది.

